జిహెచ్ఎంసి ఉద్యోగుల్లో బదిలీల టెన్షన్ ..!

- పలు విభాగాల్లో ఏళ్ల తరబడి తిష్ట
- పెరిగిపోతున్న అవినీతి..కదిలించలేని పరిస్థితి
- బదిలీ చేసినా మళ్లీ ఆ స్థానాలకే వచ్చి విధులు
- మూడేళ్లు దాటినవారిపై ఉన్నతాధికారుల ఫోకస్
- మరికొద్ది రోజుల్లోనే మార్పులు జరిగే అవకాశం

హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త : జిహెచ్ఎంసిలో బదిలీల టెన్షన్ ఉద్యోగులకు పట్టుకుంది. ఏళ్లతరబడి తాము అనుకున్న స్థానాల్లోనే ఉంటూ ఆడిందే ఆట..పాడిందే పాటగా సాగించిన పలువురు ఉద్యోగులు తమ స్థానచలనం తప్పదని టెన్షన్ పడుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారం లోకి వచ్చి తర్వాత ఆపార్టీ నేతల అండదండలతో వివిధ ప్రాధాన్యత శాఖల్లోకి వచ్చి ఉద్యోగం చేస్తున్న వారు తమ పరిస్థితి ఏంటోనని చర్చించుకుంటున్నారు. ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మున్సిపల్ ఈశాఖలో మార్పులుతేవాలని నిర్ణయించారు. ఈనేపథ్యంలో మూడేళ్లకుపైగా ఒకేచోట పనిచేసే ఉద్యోగులపై ఫోకస్ పెట్టారు. జోనల్ స్థాయినుంచి కిందిస్థాయి వరకు ఉద్యోగుల దాకా వివరాలు సిద్దంగా ఉంచారు. అయితే కమిషనర్ రోనాల్డ్‌రోస్ రెండు వారాల పాటు సెలవులపై వెల్లడంతో అది పెండింగ్‌లో పెట్టినట్లు తెలుస్తుంది. ప్రధానంగా అవినీతి ఆరోపణలు, డ్యూటీలు సరిగా చేయనివారు, ప్రజలు అందుబాటులో లేకుండా ప్రజల సమస్యలను పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహించే ఉద్యోగులపై వేటు పడనున్నట్లు తెలుస్తుంది. ఇటీవల కొన్ని శాఖల్లో జరుగున్న అవినీతిపై విజిలెన్స్ విచారణ సైతం చేయించారు. ఆరోపణలు వస్తున్న మరి కొన్ని డిపార్ట్‌మెంట్‌లపై విజిలెన్స్ విచారణ చేయడానికి సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

కమిషనర్లు వస్తుంటారు పోతుంటారు..మేము లోకల్

హైదరాబాద్ మహానగర పాలక సంస్థలో విధులు నిర్వహించే ఉద్యోగులు సంవత్సరాల తరబడి పాతుకుపోతున్నారు. వారిని ఆ స్థానాల నుంచి కదిలించడం కష్టతరంగా మారింది. కమిషనర్లు వస్తుంటారు...పోతుంటారు కానీ మమ్మల్ని ఇక్కడ నుంచి కదిలించే వారు లేరు అన్న ధీమా ఆయా అధికారుల్లో కనిపిస్తుంది. కొందరు అధికారులు అపాయింట్‌మెంట్ ఆర్డర్ తీసుకుని వచ్చి విధుల్లో చేరి ఆతర్వాత రిటైర్‌మెంట్ వరకు ఇక్కడే ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తున్నారంటే పరిస్థితి ఏవిధంగాఉందో అర్థమవుతుంది. దీంతో అలాంటి శాఖల్లో అవినీతి విచ్చల విడిగా పెరిగిపోయిందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

బదిలీ అయినా .. పలుకుబడితో మళ్లీ అక్కడికే...

ముఖ్యంగా సంస్థలో సర్కిల్ కార్యాలయం మొదలు ప్రధాన కార్యాలయం వరకు చాలా మంది ఉద్యోగులు సంవత్సరాల తరబడి పాతుకుపోయి విధులు నిర్వహిస్తున్నారు. సాధారణ బదిలీలు మొదలుకుని పదోన్నతులు వచ్చినప్పటికి బదిలీ అవ్వడం, తమ పలుకుబడి ఉపయోగించి రెండు మూడు నెలల్లో తిరిగి రావడం సాధాణం అయింది.

ఒకవేళ బదిలీ అనివార్యమైతే పక్కనే ఉన్న సర్కిల్‌కు వెళ్తున్నారు. ఉదాహరణకు ఉప్పల్ సర్కిల్ నుంచి ఎల్‌బినగర్‌గానీ, సికింద్రాబాద్‌కు వెళ్తున్నారు. కాప్రా సర్కిల్ నుంచి బదిలీ చేస్తే మల్కాజిగిరి సర్కిల్, అల్వాల్ నుంచి బదిలీ చేస్తే సికింద్రాబాద్ సర్కిల్‌కు వెళ్తూ, తిరిగి రెండు మూడు నెలలోపే పైరవీలు చేసుకుని అదే స్థానాలకు చేరుతున్నారు. అలాగే పాతబస్తీలో విధులు నిర్వహించే అధికారులల్లో చాలా మందికి బదిలీ ప్రక్రియ అంటే ఏమిటన్నది ప్రశ్నార్థకంగా మారుతుందన్న వాదన వినిపిస్తుంది. ముఖ్యంగా టౌన్‌ప్లానింగ్, పారిశుద్ధ్యంతో పాటు పలు శాఖల్లో ఈపరిస్థితి నెలకొన్నట్లు తెలుస్తుంది.

నగరంలో దంచి కొట్టిన వర్షం

పలుచోట్ల ట్రాఫిక్ జామ్

హైదరాబాద్, జూన్ 13 ప్రభాతవార్త : నగరంలో వర్షం దంచి కొట్టింది. గురువారం మధ్యాహ్నం ఒక్కసారిగా ఆకాశం మేఘావృతమై భారీ వర్షం కురిసింది. మధ్యాహ్నం రెండు గంటల వరకు ఎండతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. ఆపై వర్షం పడటంతో ప్రజలు ఉపశమనం పొందారు. ఏకదాటిగా కురిసిన భారీ వర్షానికి పలు ప్రాంతాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. డ్రైనేజీలు పొంగి ప్రవహించాయి. హయత్‌నగర్, వనస్థలిపురం, ఎల్బీనగర్, నాగోల్, చైతన్యపురి, గడ్డిఅన్నారం, దిల్‌సుఖ్‌నగర్, మలక్‌పేట్,సైదాబాద్, సంతోష్‌నగర్, బిఎన్‌రెడ్డినగర్, మీర్‌పేట్, హైకోర్టు, పాతబస్తీ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురవడంతో రహదారులపైకి వరదనీరు చేరింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. వనస్థలిపురంలో జాతీయ రహదారిపై భారీగా వరద నీరు చేరింది. చింతల్‌కుంట వద్ద వర్షపు నీరు చేరి చెరువును తలపించింది. పనామా-ఎల్బీనగర్ మధ్య వాహనాలు స్తంభించిపోయి రాకపోకలకు ఇబ్బందిగా మారింది. వర్షంతో రోడ్లపై వాహనదారులు అవస్థలు పడ్డారు. రద్దీ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిలిచిపోయింది. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. జిహెచ్ఎంసి విపత్తు నిర్వహణ బృందాలు రంగంలోకి దిగి సహాయక చర్యలు చేపట్టాయి.

యుపిఎస్‌సి పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలి

కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

హైదరాబాద్,జూన్ 13,ప్రభాతవార్త: ఈ నెల 16 ఆదివారం నిర్వహించే యూనియన్ పబ్లిక్ సర్వీసెస్ ప్రిమిలినరీ పరీక్షను సాఫీగా, ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. ఈ మేరకు గురువారం నాంపల్లి ఎగ్జిబిషన్‌గ్రౌండ్స్‌లోగల సరోజిని నాయుడు వనితా మహావిద్యాలయంలోని సమావేశమందిరంలో యుపిఎస్సీ సివిల్ సర్వీసెస్ పరీక్షణ నిర్వహణపై సూపర్‌వైజర్లు, రూట్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యుపిఎస్సీ ప్రిలిమినరీ పరీక్షను ప్రశాంతంగా, జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. జిల్లాలో 99 పరీక్షా కేంద్రాల్లో 45,153 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నట్లు తెలిపారు. జూన్ 16న ఉదయం 9.30 గంటల నుంచి 11.30 గంటల వరకు పేపర్ 1, మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 4.30 వరకు పేపర్ 2 పరీక్ష నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో రెండు పేపర్లకు పరీక్షా సమయం కంటే 30 నిమిషాల ముందే సెంటర్లలోకి చేరుకోవాలన్నారు. అలాగే అభ్యర్థులు ఎలాంటి ఎలక్ట్రానిక్ వస్తువులు తేవడానికి వీల్లేదని, అభ్యర్థులను క్షుణ్ణంగా పరిశీలించి సెంటర్లకు పంపడం జరుగుతుందన్నారు. అలాగే పరిశుభ్రమైన టాయిలెట్స్, తాగునీరు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈసందర్భంగా జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి యూపిఎస్సీ పరీక్ష నిర్వాహణపై పవరపాయింట్ ద్వారా వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాటిల్ హేమంత్ కేశవ్, యుపిఎస్సీ డిప్యూటీ సెక్రటరీ శైలేష్ గౌతమ్, అశోక్‌జోషి, ఆర్డీవోలు మహిపాల్, దశరథ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

బాలిక ఆత్మహత్య..

పేట్ బషీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త : ఒక మైనర్ బాలిక ఆత్మహత్య చేసుకున్న సంఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ప్రకాశం జిల్లా టంగుటూరు మండలం కందులూరు గ్రామానికి చెందిన కంభం శివ నాగరాజు దూలపల్లిలోని రామచంద్ర నిలయంలో నివాసం ఉంటూ మేస్త్రీగా పని చేస్తున్నాడు. ఇతనికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుమార్తె భవ్యశ్రీ మైనర్ ఇటీవల పదవ తరగతి సొంత ఊళ్లో పూర్తి చేసి తల్లిదండ్రుల వద్దకు పది రోజుల క్రితమే వచ్చింది. గురువారం మధ్యాహ్నం సుమారు 2గంటల సమయంలో ఇంట్లో ఎవరు లేని సమయంలో సీలింగ్ ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పేట్ బషీరాబాద్ పోలీసులు శ్రీభవ్య మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. కాగా ఆత్మహత్యకు గల కారణాలపై పోలీసులు ఆరా తీస్తున్నారు.

కిషన్‌రెడ్డిని అభినందించిన బిజెపి నేతలు

యూసుఫ్‌గూడ, జూన్ 13, ప్రభాతవార్త : బొగ్గుగనుల శాఖమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన కిషన్‌రెడ్డిని డిల్లీలోని వారి కార్యాలయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బీజేపి అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు. జూబ్లిహిల్స్ నియోవర్గంలోని బీజేపి కాంటెస్టెడ్ ఎమ్మెల్యే లంకల దీపక్‌రెడ్డి మాజీ కార్పోరేటర్ కిలారి మనోహర్ తదితరులు కలిసి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

కిషన్‌రెడ్డికి అభినందనలు తెలుపుతున్న హైదరాబాద్ సెంట్రల్ జిల్లా బిజేపి అధికార ప్రతినిధి కొలన్ సత్యనారాయణ

విద్యారంగంపై సిఎం ప్రత్యేక శ్రద్ధ : ప్రొ. కోదండరామ్

పంజాగుట్ట జూన్ 13 (ప్రభాతవార్త) : విద్య పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని టీజెఎస్ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరామ్ అన్నారు. పంజగుట్ట ఎర్రమంజిల్ కాలనీలో ప్రభుత్వ పాఠశాల భవనం తరలింపు విషయమై పూర్వ విద్యార్థులు, స్థానికులు ఆందోళన చెందుతున్న నేపథ్యంలో పాఠశాల భవన సముదాయానికి ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌తో కలసి స్థానికులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఎర్రమంజిల్‌లోని ప్రభుత్వ పాఠశాల భవనాన్ని ప్రభుత్వం నిమ్స్ ఆసుపత్రి, నూతన భవనాలు నిర్మించడానికి కేటాయించిన నేపథ్యంలో పాఠశాలకు అక్కడే మరోస్థలాన్ని కేటాయించడం జరిగింది. అయితే కేటాయించినస్థలంలో నిర్మాణం మొదలు పెట్టకపోవడంతోపాటు ప్రస్తుతం ఉన్న పాఠశాలకు రావడానికి విద్యార్థులకు దారిలేకపోవడంతో నిమ్స్ ఆసుపత్రి నుండి విద్యార్థులు రాకపోకలు సాగించాల్సి రావడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై స్థానిక అసోసియేషన్ నాయకులు ప్రొ కోదండరామ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ దృష్టికి తీసుకెళ్లడంతో వారు వెంటనే స్పందించి గురువారం స్కూల్ ప్రాంతాన్ని సందర్శించి సమస్య పరిష్కారానికి హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాగేందర్ మాట్లాడుతూ నిమ్స్ అవసరాల దృష్ట్యా ప్రభుత్వం ఈ స్థలాన్ని ఆసుపత్రికి కేటా యించడం జరిగిందని తెలిపారు. ప్రత్యామ్నాయ స్థలం ఇవ్వడంజరిగిందని అక్కడ వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా చూస్తామన్నారు. అక్కడ నుండే ఆర్ అండ్ బి ఈఎన్‌సీ గపతిరెడ్డి, నిమ్స్ డైరక్టర్ బీరప్పలను పిలిపించుకుని సమస్య వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నూతన పాఠశాల భవన శంఖుస్థాపన వారం రోజుల్లో మొదలు పెట్టాలని, శంఖుస్థాపన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని ఆహ్వానిస్తామని ఎమ్మెల్యే తెలిపారు. దసరా నాటికి భవన నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అప్పటి వరకు విద్యార్థుల రాకపోకలకు ప్రత్యామ్నాయ మార్గాలు చూపాలని అధికారులకు సూచనలు చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు అరుణ్ కుమార్, కళ్యాణ్, సుధాకర్, అంజాద్, జగన్ తదితరులు పాల్గొన్నారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన ప్రొ కోదండరామ్, ఎమ్మెల్యే నాగేందర్‌లకు స్థానికులు, పూర్వ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

స్టేషనరీ కొనుగోళ్లలో జాగ్రత్తలు తప్పనిసరి..!

- పరిశీలించి కొంటేనే మన్నికైన వస్తువులు లభ్యం
- తల్లిదండ్రులు, విద్యార్థులతో కిక్కిరిసిపోతున్న దుకాణాలు
- అధిక ధరలతో దోపిడీచేస్తున్న స్టేషనరీ వ్యాపారులు

హైదరాబాద్, జూన్ 13,ప్రభాతవార్త: వేసవి సెలవులను ముగించుకుని విద్యార్థులు తిరిగి పాఠశాలలకు వెళ్తున్నారు. వారికి పుస్తకాలు నోట్ బుక్‌లు, బ్యాగ్‌లు, పెన్నులు, పెన్సిళ్లు కొనడంలో తల్లిదండ్రులు నిమగ్నమైపోయారు. దీంతో నగరంలోని వివిధ స్టేషనరీ షాపులు విద్యార్థులు, తల్లిదండ్రులతో కిక్కిరిసిపోతున్నాయి. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు ఉచితంగానే ఇస్తున్నా..ప్రైవేట్ పాఠశాలల్లో కొనుక్కోవాల్సి ఉంటుంది. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున్న తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అదనపు భారం అవుతోంది. చాలా ప్రైవేట్ పాఠశాలలు ముందే ఆయా కంపెనీల వారితో మాట్లాడుకుని భారీ మొత్తంలో స్కూళ్లకే నోట్ బుక్స్ తెప్పించుకొని విద్యార్థులకు అధిక ధరలకు అమ్ముతున్నారు. కొన్ని కార్పొరేట్ విద్యాసంస్థలైతే సొంతంగా పుస్తకాలను ముద్రించి ధరను కూడా వారే నిర్ణయించి విద్యార్థుల నుండి అందినకాడికి దోచుకుంటున్నారు. ఈ దోపిడీ ఇలాఉంటే స్టేషనరీ నిర్వాహకులు విద్యార్థులను, తల్లిదండ్రులను నిలువునా దోచేస్తున్నారు. ఈమేరకు తూనికలు కొలతల అధికారులు నగరంలోని పలు ప్రాంతాల్లో స్టేషనరీ, గిఫ్ట్ షాపుల్లో విస్తృతదాడులు నిర్వహించారు. పుస్తకాల అమ్మకాల్లో కొందరు వ్యాపారులు భారీగా మోసం చేస్తున్నట్లు అధికారులు గుర్తించారు. ప్రత్యేకించి పుస్తకాలపై ఎమ్మార్పీ ధరలు ముద్రించకపోవడం, తయారీ దారుడి చిరునామా లేకపోవడం వంటివి అధికారులు తనిఖీల్లో బయటపడ్డాయి. వ్యాపారులు చెప్పినట్టుగా నిర్ణీత పేజీలు లేకపోవడం, పుస్తకం మందం తక్కువగా ఉండటం వంటివే కాకుండా ఎంఆర్‌పీ ముద్రించకుండా ధరలు వారే నిర్ణయించి అమ్ముతున్నారు. ఇక గిఫ్ట్ ఆర్టికల్స్, పెన్నులు, పిల్లలకు అవసరమై వస్తువులు, నోట్‌పుస్తకాలు ఇతర వస్తువులపై ఎమ్మార్పీ ధరలు లేకుండా అమ్ముతున్న విషయం బయటపడటంతో ఆయా స్టేషనరీలను హెచ్చరించి నోటీసులు ఇచ్చారు

తల్లిదండ్రులు జాగ్రత్తలు పాటించాలి...

వినియోగదారుల హక్కుల చట్టం-1986 ప్రకారం ప్రతి అమ్మకందారుడు అమ్మే వస్తువులకు సంబంధిచి ఎమ్మార్పీ, ఉత్పత్తిదారుడి చిరునామా ముద్రించాలి. అయితే స్టేషనరీ షాపుల్లో మాత్రం ఎలాంటి ఎమ్మార్పీ, చిరునామాలు లేకుండా వినియోగదారుల కళ్లుగప్పి అందినకాడికి దోచుకుంటున్నారు. ఇప్పటికే అధిక ఫీజులతో బేజారవుతున్న తల్లిదండ్రులకు పుస్తకాల కొనుగోలు అదనపు భారంగా మారింది. షాపుల్లోనూ ప్రైవేట్ పబ్లిషర్ల పుస్తకాలు ఎక్కువ ధరకే అమ్ముతున్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు కొన్ని జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎక్కడ తక్కువ ధరకు దొరుకుతాయో ముందుగానే కనుక్కోవాలి. హోల్‌సేల్ వ్యాపారుల వద్ద పుస్తకాలు కొనుగోలు చేస్తే తక్కువ ధరకు దొరకడంతో పాటు నాణ్యమైన పుస్తకాలు, నోట్‌బుక్‌లు దొరికే అవకాశం ఉంది. నోట్స్ కొనేటప్పుడు పేపర్ క్వాలిటీ, అట్టలు గట్టిగ ఉన్నాయా లేదా చూసుకోవాలి. అలాగే పెన్నులు,పెన్సిళ్లు సైతం తక్కువ ధరకే లభిస్తాయి. ఆమేరకు కొనుగోలు దారుడికి లాభం కలిగినట్టే.. నోట్ పుస్తకాలన్నీ ఒకేసారి కాకుండా అర్థ సవత్సరానికి సరిపడకొని మిగతావి కొన్న నోట్స్ రాయడం పూర్తయిన తర్వాత కొనాలి. ఒకేసారి నోట్ స్బుక్ కొటే విద్యార్థి వాటిని వృథా చేసే ఆస్కారం ఉంటుంది.

అంతేకాకుండా వాటిని స్కూళ్లనో.. లేక ఇంట్లోనో పోగొట్టే అవకాశం ఉంటుంది. అలాగే బ్యాగుల కొనుగోలు విషయంలోనూ తల్లిదండ్రులు వాటి నాణ్యతను, మన్నికను తప్పక దృష్టిలో ఉంచుకొని విద్యార్థులకు సౌకర్యంగా ఉన్న బ్యాగులనే కొనాలి. వాటిలో కంపాక్స్ బాక్స్, టిఫిన్ బాక్స్ వంటివి పెట్టుకోవడానికి అనువుగా ఉన్నవాటిని ఎంపిక చేసుకోవాలి. ఇక పెన్నుల పెన్సిళ్లు కొనడంలో జాగ్రత పాటించాలి. ఒకేసారి ప్యాకెట్‌కంటే ఎక్కువ కొనొద్దు అలాకొంటే విద్యార్థులు వాటిని పోగొట్టే అవకాశం ఉంటుంది. ఇక స్కూల్‌డ్రెస్‌లు,షూస్ వంటి వాటి కొనుళ్లపైన ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. ఒకసారి కొంటే సవంత్సరం అంతా వినియోగిస్తారు కాబట్టిమన్నికైన, చూసేందుకు బాగా ఉన్నవాటినే కొనాలి. రేటు విషయంలో మనంకొనుగోలు చేసే వస్తువుల ధరలు పలు దుకాణాల్లో వాకబు చేయడంద్వారా తక్కువ దొరకడంతో పాటు నాణ్యమైన వస్తువులు దొరికే అవకాశం ఉంది. ఇలా ప్రతి తల్లిదండ్రులు తగిన జాగ్రత్తతో వస్తువులను ఎంపిక చేసుకుంటే ప్రతి పైసా వృథా కాకుండా ఉంటుంది.

తెలుగుభాషలో అత్యుత్తమ ప్రతిభకు

అమృతవల్లికి అంతర్జాతీయ అవార్డు

నాంపల్లి, జూన్ 13 ప్రభాతవార్త : ప్రతీయేట వివిధ దేశాలకు చెందిన ప్రతిభావంతులను గుర్తించి అంతర్జాతీయ పురస్కారంతో సత్కరిస్తున్న మలేషియాకు చెందిన యునైటెడ్ హెరిటేజ్ ఆర్ట్ అండ్ కల్చరల్ సంస్థ ఆ పురస్కారానికి ఈ సంవత్సరానికిగానూ ఎ.వి.ఎస్.డి.అమృతవల్లిని ఎంపిక చేసినట్లు తెలంగాణ ప్రభుత్వంచే గుర్తింపు పొందిన మన సంస్కృతి పరీక్షా సంచాలకుడు డా. అనిల్‌కుమార్ దివేది గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తమ సంస్థ రాష్ట్రస్థాయిలో తెలుగు ప్రతిభా పరీక్షలో నిర్వహించిన పరీక్షల్లో వరుసగా 6సార్లు విజేతగా నిలవడంతోపాటు సీబీఎస్ఈ పదో తరగతిలో 99శాతం మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. జూన్ 17న మలేషియాలోని కౌలాలమ్‌పూర్‌లో జరుగనున్న అంతర్జాతీయ పురస్కారాల ప్రదానోత్సవంలో అక్కడి ప్రముఖ అతిథుల చేతులమీదుగా అమృతవల్లికి అంతర్జాతీయ పురస్కారం అందజేస్తారని తెలిపారు. భారతదేశం నుండి ఈమె ఎంపికపట్ల చిన్నారి తల్లిదండ్రులతోపాటు పాఠశాల డైరెక్టర్ విజయ్‌ప్రకాష్, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తపరిచారు.

కిషన్ రెడ్డి, బండి సంజయ్‌లకు మర్రి అభినందనలు..

బేగంపేట జూన్ 13,ప్రభాతవార్త : కేంద్ర మంత్రులుగా బాధ్యతలు స్వీకరించిన జి.కిషన్‌రెడ్డి బండి సంజయ్‌కుమార్‌లు గురువారం ఢిల్లీలోని తమ తమ కార్యాలయాల్లో పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి పెద్ద సంఖ్యలో బీజేపీ శ్రేణులు తరలివెళ్లి వారిరువురికి అభినందనలు తెలియజేసారు. మాజీ ఎన్‌డీఎమ్‌ఏ ఉపాధ్యక్షులు మర్రి శశిధరరెడ్డి కిషన్‌రెడ్డి, బండి సంజయ్‌లనుకల్సి శుభాకాంక్షలు తెలియజేసారు.

వర్షం నీరు నిలవకుండా ముందస్తు జాగ్రత్తలు

సికింద్రాబాద్ జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ రవికిరణ్

బేగంపేట జూన్ 13, ప్రభాతవార్త : సికింద్రాబాద్ పరిధిలో వర్షపు నీరు నిల్చి ఉండే 17 పాయింట్లను గుర్తించి ఆయా ప్రాంతాలను గురువారం సంద్శించి ఆయా ప్రాంతాల్లో వర్షపు నీరు నిల్వకుండా ఉండేలా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టి నట్లు సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవి కిరణ్ తెలియజేసారు. సికింద్రాబాద్ జోన్‌పరిధిలో వర్షపునీరు నిల్చి ఉండే ప్రాంతాల్లో వర్షం రాకముందే తగిన ముందు జాగ్రత్త చర్యలు చేపట్టామన్నారు. ట్రాఫిక్ పోలీసులతో కల్సి 17 ప్రాంతాలను పరిశీలించామన్నారు. వారి సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఎక్కడ నీరు నిలిచినా, చెట్ల కొమ్మలు రోడ్లపై ఉన్నా వాటిని వెంటనే తొలగించడం జరుగుతుందని, ఒక వేళ తమ దృష్టికి రాని సమస్యలు ఏమైనా ఉంటే ప్రజలు స్వచ్ఛందంగా అధికారుల దృష్టికి తీసుకు వస్తే వెంటనే వాటిని తొలగించి సమస్యను పరిష్కరిస్తామని ప్రజలు వర్షం కురుస్తున్న సమయంలో అప్రమత్తంగా ఉంటూ తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ,జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోలు రూం 040 2111111 నెంబరుకు సమాచారం ఇవ్వాలని జోనల్ కమీషనర్ రవి కిరణ్ తెలియజేసారు.

ప్రభుత్వ ఉద్యోగికి రూ.1లక్ష టోకరా

అశ్లీల వీడియోలు, వేధింపు సందేశాల పేరుతో మోసం

హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త: అశ్లీల వీడియోలు, వేధింపు సందేశాలు పంపినందుకుగానూ కేసు నమోదు చేశామంటూ ప్రభుత్వ ఉద్యోగి నుంచి సైబర్ నేరస్థులు రూ.1లక్ష కాజేసిన ఘటన గురువారం చోటు చేసుకుంది. నగర సైబర్ సెక్యూరిటీ పోలీసుల వివరాల ప్రకారం, హైదరాబాద్‌కు చెందిన ప్రభుత్వ ఉద్యోగి(38)కి తొలుత టెలికామ్ డిపార్ట్‌మెంట్ పేరుతో ఫోన్ చేసిన సైబర్ నేరగాళ్ళు, అతడి ఫోన్ నెంబరుని బ్లాక్ చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం అతడి పేరు మీద ముంబైకు చెందిన 17 మంది నుంచి అశ్లీలమైన పోర్న్ వీడియోలు, వేదింపు సందేశాలు పంపుతున్నట్లు ఫిర్యాదులందాయనీ తెలిపారు. కాగా, తాను అటువంటివేవీ పంపలేదని బాధితుడు చెప్పగా, నేరానికి ఉపయోగించిన ఫోన్ నెంబర్ బాధితుడి పేరుమీదే ఉందని, తాము చర్యలు తీసుకున్నట్లు అపరిచిన వ్యక్తులు ఫోన్లో తెలిపారు. అనంతరం బాధితుడికి ముంబై సైబర్ క్రైమ్ పేరుతో నకిలీ వాట్సాప్ వీడియో కాల్ వచ్చింది. అతడి పేరు మీద నమోదైన ఫిర్యాదునీ, ఎఫ్ఐఆర్ కాపీనీ వాట్సాప్ ద్వారా పంపించారు సైబర్ నేరగాళ్ళు. పోలీసుల హిట్‌లిస్టులో ఉన్న నేరస్థుడు నరేష్‌గోయల్ మనీ లాండరింగ్ కేసులో బాధితుడి పేరు ఉన్నట్లు గుర్తించాడు. నేరస్థుడు నరేష్‌గోయల్, బాదితుడికి కమీషన్ డబ్బు పంపినట్లుగా వాంగ్మూలం ఇచ్చాడని, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, ఆర్‌బీఐ ఉత్తరువుల ప్రకారం అతడి బ్యాంకు ఖాతాలు నరేశ్ గోయల్ బ్యాంకు ఖాతాలతో మ్యాచ్ అయ్యాయా లేదా అనే నిర్ధారణ చేయాలని నమ్మబలికారు. అనంతరం బాధితుడి బ్యాంకు ఖాతా నుంచి డబ్బుతో పాటు, స్క్రీన్ షాట్ పంపమని ఒత్తిడి చేశారు. వారికి రూ.1లక్ష పంపిన అనంతరం జరిగినది మోసమని బాధితుడు ఆలస్యంగా గ్రహించాడు. దాంతో అతడు సైబర్ క్రైమ్ పోలీసులను ఆశ్రయించగా, ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బాధితుడి డబ్బు రికవరీ చేసే కోణంలో చర్యలు తీసుకుంటున్నారు.

అటవీ సెక్షన్ అధికారుల ప్రవేశ శిక్షణా స్నాతకోత్సవం

జీడిమెట్ల, జూన్ 13, ప్రభాతవార్త తెలంగాణ అటవీ అకాడమీ, దూలపల్లిలో గురువారం 22వబ్యాచ్ శిక్షణ అటవీ సెక్షన్ అధికారుల ప్రవేశ శిక్షణా కార్యక్రమ స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ అటవీ అకాడమీ సంచాలకులు ఎస్.జె.ఆషా పాల్గొన్నారు. సెక్షన్ అధికారుల కోర్స్ డైరెక్టర్ ఎస్.ఎ నాగినీ భాను శిక్షణా కార్యక్రమం రిపోర్టును సమర్పించారు. సమావేశంలో శిక్షణార్థులకు ఎస్.జె.ఆషా దృవపత్రాలను, ప్రతిభనుకనబరిచిన అధికారులకు బంగారు పతకాలను, పత్రిభా పత్రాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ అటవీ డివిజన్‌కు చెందిన టి. వినోద్‌కుమార్ అత్యధికంగా 5 బంగారు పతకాలను సాధించారు. అదిలాబాద్ అటవీ డివిజన్‌కు చెందిన వి.సరిత 3 పతకాలను, జి.శ్రీనివాస్ 2 పతకాలను, ఎస్.కె.నహీదా పర్వీన్, కె.ఆరిస్టాటిల్, ఎస్.శ్రీకాంత్, పి.మమత ఒక్కొక్క బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా శిక్షణ ముగించుకున్న అధికారులు మాట్లాడుతూ తాము తెలంగాణ అటవీ అకాడమీలో శిక్షణా కాలంలో వృత్తి సంబంధమైన జ్ఞానాన్ని, మెళకువ

సమావేశంలో మాట్లాడుతున్న సింగిరెడ్డి లక్ష్మారెడ్డి

ఇళ్లు నిర్మించుకునేందుకు అనుమతి ఇవ్వాలి

సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త: కాప్రా మున్సిపాలిటి పరిధిలోని ఈసిఐఎల్ సమీపంలో తాము చట్ట ప్రకారం కొనుగోలు చేసిన స్థలాల్లో గృహాలు నిర్మించుకునేందుకు జిహెచ్ఎంసి అనుమతి ఇవ్వాలని, అలాగే రిసేల్ చేసుకునేందుకు సబ్-రిజిస్ట్రార్ కార్యాలయం అవకాశం కల్పించాలని శ్రీ సాయి కృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది. ఈ మేరకు సిఎం రేవంత్‌రెడ్డి కార్యాలయం, ప్రజా వాణిలో, మేడ్చల్ మలా ర్జిగిరి జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రాలు సమర్పించడం జరిగిందని అసోసియేషన్ నాయకులు తెలిపారు. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు సింగిరెడ్డి లక్ష్మారెడ్డి, సభ్యులు పి.ఎస్.మూర్తి, ఎన్.దుర్గాప్రసాద్, రాజేష్, ఎస్.శ్రీధర్‌రెడ్డి, రాము మాట్లాడుతూ సర్వే నెంబరు 177లోగల 13 ఎకరాల, 20 గుంటల భూమిని పట్టాదారుల నుంచి 15 సంవత్సరాల క్రితం ఖరీదు చేయడం జరిగిందన్నారు. ఇందులో 220 ప్లాట్ల ఉన్నాయని, సగం మంది గృహాలు నిర్మించుకోవడం జరిగిందన్నారు. కాగా మిగిలిన వారు గృహాలు నిర్మించుకునేందుకు జిహెచ్ఎంసి అనుమతి కోరడం జరిగిందని, అలాగే రిసేల్ చేసుకునేందుకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అనుమతి కోరామని,కాని అధికారులు నిరాకరించారని వారు ఆరోపించారు. పాత పట్టాదారులలో ఒకరిద్దరు గృహాలు నిర్మించుకోకుండా, రిసేల్‌కు అవకాశం లేకుండా అడ్డుపడుతున్నారని, వారు భూకబ్జాదారులని అధికారులను, ప్లాట్ యజమానులు బెదిరిస్తున్నారని, వారిపైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయంలో సిఎం జోక్యం చేసుకుని సమస్యను పరిష్కారించి తమకు న్యాయం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఎమ్మెల్యే అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలి

మాట్లాడుతున్న ఎర్ర సత్యనారాయణ

సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త: రాష్ట్రంలో 55 లక్షలకుపైగా జనాభా కలిగిన కురుమ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు రాష్ట్ర మంత్రి వర్గంలో తక్షణమే ప్రాతినిధ్యం కల్పించాలని తెలంగాణ కురుమ రాజకీయ జెఎసి ఎఐసిసి, టి-పిసిసిని డిమాండ్ చేసింది. గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జెఎసి ప్రతినిధి జక్కుల వంశీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలంగాణ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, తెలంగాణ రాష్ట్ర బిసి ఫ్రంట్ ఛైర్మన్ గోరిగె మల్లేషయాదవ్, జెఎసి నాయకులు గోరేగే మల్లేషకురుమ తదితరులు మాట్లాడుతూ అంతర్జాతీయంగా జీసెస్ క్రిస్తు, మహ్మద్ ప్రవక్తలకు మూలలు ఈ కురుమ సామాజిక వర్గంతో ముడిపడి ఉందని, 1940లో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో మొదటిసారిగా కొల్లూరి మల్లప్ప ప్రారంభించి, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా కొనసాగిన ఇతను, తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ కులస్తుడని, అలాగే తన ప్రాణాలను అర్పించిన బెల్లి లలిత కూడా కురుమ కులస్తులేనని చెప్పారు. కురుమ కులస్తుల త్యాగాలను గుర్తించి అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని వారు కోరారు. అలాగే కురుమ కులస్తులకు ప్రత్యేకంగా ఒక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని, నామినేటేడ్ పదవుల్లో అవకాశం కల్పించాలని, గతంలో గోర్రెలకు కురుమ కులస్తులు డబ్బులు చెల్లించడం జరిగిందని, తక్షణమే గోర్రెలను పంపిణి చేయాలని వారు డిమాండ్ చేశారు.

ప్రారంభమైన పుష్కర బ్రహ్మోత్సవాలు

ప్రజారోహణంలో పాల్గొన్న భక్తులు

యూసుఫ్‌గూడ, జూన్ 13, ప్రభాతవార్త : శ్రీవివేకానందనగర్‌లోని శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానంలో శ్రీభూనీల సమేత శ్రీవెంకటేశ్వర స్వామి వారి పుష్కర(12వ) బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. గురువారం ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయమే సుప్రభాత సేవ, సేవాకాలం, నిత్యారాధన, యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ట శాంతిపాఠం, వేదవిన్నపాలు, ధ్వజారోహణ ధ్వజకుంభమూర్తి, కుంభారాధన, పూర్ణాహుతి,ధ్వజారోహణం, బలిహరణం, నివేదన, మంగళశాసనం(సంతానార్థులకై విశేష గరుడ ప్రసాద వితరణ) తదితర పూజలను నిర్వహించారు. ఈనెల 17వ తేదీ సోమవారం వరకు నిత్యం స్వామి వారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు ఉంటాయని భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని రకాల ఏర్పాట్లను పూర్తిచేయడం జరిగిందని ఆలయ చైర్మన్ పులిగోళ్ళ శ్రీనువాస్ యాదవ్ పేర్కొన్నారు. కార్యక్రమంలో పులిగోళ్ల అంజమ్మ, గుత్తి కొండ రామకృష్ణ, కొక్కిరాళ్ళ ప్రకాష్‌రావు, రామారావు, విత్తనాల కేశవ రావు, కళవల ఏడుకొండలు, చిలకల కృష్ణారెడ్డి, బొంతు హరికృష్ణ, ఇ. వెంకటరామారావు, వెంకన్న, వరలక్ష్మీ, కృష్ణవేణి, టి.లక్ష్మీ, పాల్గొన్నారు.

మాతాజీనగర్‌లో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

బేగంపేట జూన్ 13, ప్రభాతవార్త : బేగంపేట మాతాజీనగర్ లోని హుస్సేన్ సాగర్ ఎఫ్ టీ ఎల్ స్థలంలో అక్రమ నిర్మాణాలను గురువారం ఉదయం అధికారులు కూల్చివేసారు. మాతాజీనగర్ బస్తీని ఆనుకుని సర్వే నెంబరు 194 బై 8 బై 1 లో 10ఎకరాల 20 గుంటల స్థలం ఉంది. ఇది ప్రభుత్వ స్థలంగా అధికారులు పేర్కొన్నారు. ఎఫ్ టీ ఎల్ పరిధిలో ఉన్న ఇక్కడ అక్రమ నిర్మాణాలు, ఓ ప్రార్థనా మందిరాన్ని నిర్మించి మత విద్వేషాలు రెచ్చగొట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారంటూ బీజేపీ సీనియర్ నాయకులు నెమలి ఆనంద్ (నందు) తో పాటు మాతాజీ నగర్ బస్తీ సంఘం అధ్యక్షులు నరేష్ బీజేపీ డివిజన్ అధ్యక్షుడు గోవింద్, ప్రధాన కార్యదర్శి మైసూర్ మధు, తారకం పేట శ్రావణ్‌కుమార్,తో పాటు బస్తీ వాసులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లి మేడ్చల్ జిల్లా కలెక్టర్, జీహెచ్ఎంసీ, రెవెన్యూ అధికారులతో పాటు హైదరాబాద్ నగర పోలీస్ కమీషనర్ కొత్తకోట శ్రీనివాసరెడ్డి,నార్త్‌జోన్ అడిషినల్ డిసిపి పి.అశోక్, సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవి కిరణ్,బేగంపేట పోలీసులకు ఫిర్యాదు చేసారు. మంగళవారం ప్రజావాణీలో సైతం ఇదే విషయంపై వారు ఫిర్యాదు చేసిన విషయం తెల్సిందే. బుధవారం బీజేపీనేత నెమలి ఆనంద్ తో పాటు బస్తీ వాసులు మరో సారి మేడ్చల్ జిల్లా కలెక్టర్,డిప్యూటీ కలెక్టర్లకు ఫిర్యాదు చేసారు. స్పందించిన మేడ్చల్ కలెక్టర్ గౌతమ్‌పాత్రూ,డిప్యూటీ కలెక్టర్ చంద్రావతిలు వెంటనే బాలానగర్ తహశీల్దార్ శ్రీనివాస్‌కు ఎఫ్ టీ ఎల్ లో ఉన్న అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలంటూ ఆదేశాలు జారీ చేయడంతో గురువారం బాలానగర్ తహశీల్దార్ శ్రీనివాస్,ఆర్ ఐ లు శ్రీదేవి,గాయత్రి,నార్త్‌జోన్ డీసీపీ రోహిణి ప్రియదర్శిని,బేగంపేట ఏ సీ పీ గోపాల కృష్ణ మూర్తి పర్యవేక్షణలో పెద్ద సంఖ్యలో పోలీసు బందోబస్తు నడుమ జేసీబీల సహాయంతో జీహెచ్ఎంసీ, రెవెన్యూ సిబ్బంది అక్రమ నిర్మాణాలను నేలమట్టం చేసారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ జోనల్ కమీషనర్ రవి కిరణ్,డిప్యూటీ కమీషనర్ సమ్మయ్య,తదితరులు కూల్చివేతలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా బీ జే పీ నాయకులు నెమలి ఆనంద్(నందు) మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాన్ని అధికారులు పరిరక్షించాలని,ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. స్థల ఆక్రమణలకు పాల్పడుతూ మత విద్వేషాలు రెచ్చగొడుతున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని కోరారు.

జాతీయ క్రీడా కోడ్‌ను ప్రభుత్వం అమల్లోకి తేవాలి

మాట్లాడుతున్న పవన్‌కుమార్

సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త: ప్రభుత్వం తక్షణమే జాతీయ క్రీడాకోడ్‌ను అమలులోకి తీసుకురావాలని తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్‌కుమార్, కోశాధికారి కనపర్తి రమేష్, లక్ష్మణ్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏ టోర్నమెంట్ జరిగినా సంబంధిత క్రీడల్లో గుర్తింపు కలిగిన రాష్ట్ర,జిల్లా క్రీడా సంఘాల అనుమతితోనే జరగాలని గురువారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో వారు కోరారు. డబ్బులు దండుకోవడానికి తీరుకోక టోర్నమెంట్ పెడుతూ క్రీడాకారుల నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని, అంతర్ రాష్ట్రీయ క్రీడా పోటీలపేరుతో కొంతమంది లక్షల్లో డబ్బులు దండుకుంటున్నారని, దీంతో అవగాహన లేని తల్లిదండ్రులు అప్పులుచేసి మరి పనికిరాని ఆటలు ఆడించి ఆ తరువాత బాధ పడుతున్నారని వారు విచారం వ్యక్తంచేశారు. క్రీడారంగాన్ని కుల,మత, రాజకీయాలకు అతీతంగా అభివృద్ధిలోకి తెచ్చేలా ప్రభుత్వం క్రీడా ప్రణాళికను ఏర్పాటు చేయాలని, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ(ఎస్‌టిఎజి)ను నిద్రావస్థ నుంచి లేపి క్రీడా రంగాన్ని అభివృద్ధి పరచడానికి ప్రతి విభాగం ఉరకలు పెట్టేలా చర్యలు చేపట్టాలని, క్రీడా రంగాన్ని గాడి తప్పించే వారిపై ఎస్ఎటిజి చర్యలు తీసుకోవాలని, తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్(టిఓఎ)ని ప్రక్షాళన చేసి సరైన రథసారధులతో క్రీడా సంఘాలు ఏర్పడేలా చూడాలని, క్రీడా సంఘాలన్నింటికి సముచిత స్థానం కల్పించేలా ప్రభుత్వం చూడాలన్నారు. అన్ని పరిపాలనా విభాగాల్లో ఉన్నట్లుగా క్రీడా సంఘాల కోసం నెల కొకసారిగాని, మూడు నెలలకొకసారి గ్రీవెన్స్ డే ఫర్ స్పోర్ట్స్ అసోసియేషన్‌ను అటు టిఓఎలో ఇటు ఎస్ఎటిజిలో ఏర్పాటు చేయాలని, దీంతో ఎప్పటి సమస్యలు అప్పుడు తీర్చుకోవడానికి వీలు ఉంటుందని దొంగ అసోసియేషన్ బాధలు తగ్గుతాయని, క్రమశిక్షణ కలిగిన సమాజం క్రీడారంగం ద్వారానే సాధ్యమవుతుందని వారు స్పష్టం చేశారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు విజయ్‌కుమార్, తిరుమల్‌రెడ్డి, సి.పుల్లయ్య, సంజయ్ కుమార్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

కవులను సత్కరిస్తున్న అఖిలభారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ సత్యనారాయణ

చిక్కడపల్లి, జూన్ 13 ప్రభాతవార్త: పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా గుర్తుంచుకుని మొక్కలు నాటాలని రాష్ట్ర ప్రభుత్వ పాఠశాల విద్య శాఖ జాయింట్ డైరెక్టర్ పాలడుగు సరోజినీదేవి అన్నారు. అంతర్జాతీయ పర్యావరణ వారోత్సవాల్లో భాగంగా నవభారత నిర్మాణ సంఘం, ఐపివైజి, హెచ్‌డబ్ల్యు పిఎల్(కోరియా) సంయుక్త ఆధ్వర్యంలో బహుభాష కవి సమ్మేళనం జరిగింది. అఖిలభారత పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు తుమ్మ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన 'పర్యావరణం పౌరుల హక్కు' అంశంపై కవిసమ్మేళనంలో కవులు తమ తమ కలాలెత్తి చాటారు. పాలడుగు సరోజినీదేవి మాట్లాడుతూ కాలుష్య నివారణకు నాంది పలకాలన్నారు. తుమ్మ సత్యనారాయణ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రభుత్వ బాధ్యత అని, మంచి పర్యావరణాన్ని పౌరులకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాల్సిన అవసరం ఉందన్నారు. నవభారత నిర్మాణ సమితి అధ్యక్షుడు సూరేపల్లి రవికుమార్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో మంచి వాతావరణాన్ని సృష్టించుకోవాల్సిన అవసరం ఉందని, వాతావరణ కాలుష్యాన్ని నివారించి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలన్నారు. నదులు, సముద్రాలు కాలుష్యానికి గురవుతూ పెను ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని, మంచి పర్యావరణం లేని పక్షంలో మనం ఎంత సంపాదించినా ఎన్ని ఆస్తులు సమీకరించుకున్నా దక్కేది శూణ్యమన్నారు. మానవ వినాశనానికి మానవులే కారణమవుతున్నారని అన్నారు. కవిసమ్మేళనంలో సుధా ఠాకూర్, విజయలక్ష్మి వడ్డేపల్లి, సత్యవీణ మొండ్రేటి, పోచం లక్ష్మీనరసయ్య, డాక్టర్ కుడికాల జనార్దన్, తుమ్మ జనార్దన్, వైరాగ్యం ప్రభాకర్‌తో పాటు హిందీ, ఉర్దూ, ఇంగ్లీష్, కన్నడ బహు భాషలలో 50కిపైగా కవులు పాల్గొని తమ అమూల్యమైన కవతలను వినిపించారు. ఈ సందర్భంగా కవులను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు.

క్రీడాకారులతో కమిషనర్ అవినాష్ మహంతి, నటి రెజీనా కసాండ్రా

గచ్చిబౌలి నవోదయలో పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరం ప్రారంభం

గచ్చిబౌలి, జూన్ 13 ప్రభాతవార్త : శారీరకంగా వికలాంగులైన విద్యార్థుల్లోని ప్రతిభ వెలికితీయడమే లక్ష్యంగా ఆదిత్య మెహతా ఫౌండేషన్, నవోదయ విద్యాలయ సమితి ఆధ్వర్యంలో గచ్చిబౌలి జెఎన్‌వి రంగారెడ్డి క్యాంపస్‌లో పారా స్పోర్ట్స్ ప్రతిభ గుర్తింపు, శిక్షణా శిబిరాన్ని ప్రారంభించారు. ఈనెల 18వ తేదీ వరకు కొనసాగనున్న ఈ శిబిరాన్ని సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మహంతి గురువారం ప్రారంభించారు. దేశవ్యాప్తంగా ఉన్న జవహర్ నవోదయ విద్యాలయాలకు చెందిన 400 మంది విద్యార్థులు ఈ శిబిరంలో పాల్గొంటున్నారు. ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారాస్పోర్ట్స్‌లో పాల్గొంటున్న క్రీడాకారుల విజయాలు మిగిలిన విద్యార్థులకు స్ఫూర్తిగా నిలుస్తాయన్నారు. ఇక్కడి వచ్చిన విద్యార్థులు శారీరకంగా వికలాంగులైనా ప్రతి ఒక్కరిలో చాలా ప్రతిభ దాగి ఉందన్నారు. సినీనటి, ఆదిత్య ఫౌండేషన్ ట్రస్టీ రెజీనా కసాండ్రా మాట్లాడుతూ పారాస్పోర్ట్స్‌లో విద్యార్థులు పతకాలు సాధించి దేశం గర్వపడేలా చేయాలన్నారు. ఆదిత్య మోహతా ఫౌండేషన్ నుంచి శిక్షణ పొందిన జ్యోతి, అర్షద్‌లు రికార్డులు బద్దలు కొట్టారని, పారిస్‌లో జరిగే పారా ఒలంపిక్స్‌కు ఎంపికైన మొదటి భారతీయులు వీరని అన్నారు. అడ్డంకులను అధిగమించి కొత్త బెంచ్‌మార్క్‌లను క్రియేట్ చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ సమితి హైదరాబాద్ రీజియన్ డిప్యూటీ డైరెక్టర్ గోపాలక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

టౌన్‌ప్లానింగ్ అధికారుల తీరుపై బిజెపి కార్పొరేటర్లు ఆగ్రహం

హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:

జిహెచ్ఎంసి టౌన్‌ప్లానింగ్ విభాగం అధికారుల తీరుపై బిజెపి కార్పొరేటర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రేటర్ వ్యాప్తంగా చాలా ప్రాంతాల్లో నిబంధనలకు విరుద్దంగా లేఔట్లకు అనుమతులు ఇస్తున్నారని గురువారం సిసిపికి ఫిర్యాదు చేశారు. ఈసందర్భంగా బిజెపి కార్పొరేటర్లు లచ్చిరెడ్డి, నర్సింహ్మారెడ్డి, వంగ మధుసూధన్‌రెడ్డి, రంగాగుప్తా ఇతర కార్పొరేటర్లు మాట్లాడుతూ బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలో 65ఎకరాల భారీ లేఅవుట్‌లో నిబంధనలు అతిక్రమించనట్లు ఆరోపించారు. జోనల్‌పరిధిలో ఉన్న సిటీప్లానర్లు అక్రమ లేఅవుట్లు వేస్తున్న సంస్థలతో లాలూచీ పడటం వల్ల స్థానికులు ఇబ్బంది పడుతున్నారన్నారు. కార్పొరేటర్లుగా తాము ఫిర్యాదు చేసిన పట్టించుకోవడం లేదని తక్షణం చర్యలు తీసుకోకపోతే ఆందోళన ఉధృతం చేస్తామని వెల్లడించారు.

శంకర్ యాదవ్‌కు నివాళులర్పించిన ఇంద్రకరణ్ రెడ్డి

కంటోన్మెంట్, జూన్ 13 ప్రభాతవార్త: సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ సోదరుడు, మోండామార్కెట్ అధ్యక్షుడు తలసాని శంకర్ యాదవ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి గురువారం మారేడ్‌పల్లిలోని నివాసానికి చేరుకొని శంకర్‌యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విజయ డెయిరీ మాజీ చైర్మన్ భూమారెడ్డి, కాంగ్రెస్ నాయకులు నవీన్‌యాదవ్, బిఆర్ఎస్ నేత సైదాలాబ్‌యాదవ్ పాల్గొన్నారు.

టిటిడి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఘనంగా ధ్వజారోహణం

సైఫాబాద్, జూన్ 13 ప్రభాతవార్త: లిబర్టి వద్దగల టిటిడి బాలాజీ భవన్ శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం 19వ వార్షిక బ్రహోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం ధ్వజారోహణ కార్యక్రమం ఘనంగా జరిగింది. అనంతరం వందలాది మంది భక్తుల గోవింద నామస్మరణంతో శేష వాహనంపై శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో అత్యంత వైభవంగా కన్నుల పండువగా సాగింది. గోవింద నామస్మరణంతో పురవీధులు మారుమ్రోగాయి. భక్తులు ఇంటి ముందుకు వచ్చిన శ్రీవారిని దర్శించుకున్నారు. కోబ్బరికాయలు కోట్టారు. పూలు, పండ్లు సమర్పించుకున్నారు. రాత్రి 8 గంటలకు శ్రీ హనుమంత వాహనంపై శ్రీవారి ఊరేగింపు పురవీధుల్లో ఘనంగా జరిగింది. ఉదయం నుంచి రాత్రి వరకు దేవాలయంకు భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి శ్రీవారికి పూజలు నిర్వహించుకున్నారు. ఈ ఊరేగింపులో టిటిడి ఎఇవో రమేష్‌బాబు, లోకల్ అడ్వయిజరి కమిటి మాజీ ఉపాధ్యక్షుడు త్రినాథ్‌బాబు, ఉద్యోగులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు. అనంతరం దేవాలయంలో భక్తులకు తీర్థ ప్రసాద వితరణతోపాటు మధ్యాహ్నం, రాత్రి అన్న ప్రసాద వితరణ జరిగింది. ఈ వార్షిక బ్రహోత్సవాలు ఈ నెల ఈ నెల 17వ తేదీ వరకు జరగనున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకుని దేవాలయం ఎదుట నిలువెత్తున శ్రీవేంకటేశ్వరస్వామి చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. శ్రీవారి ఫోటోఎదుట భక్తులు పెద్ద ఎత్తున ఫోటోలు దిగి సంతృప్తి పొందారు. 14వ తేదీ ఉదయం 8 గంటలకు సూర్యప్రభ వాహనంపై శ్రీవారి ఊరేగింపు, 10 గంటలకు స్నపన తిరుమంజనం, రాత్రి 8 గంటలకు చంద్రప్రభ వాహనంపై శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీవారి ఊరేగింపు పుర వీధుల్లో కొనసాగుతుంది.

నూతన ఆవిష్కరణలకు ఇంజనీరింగ్ విద్యార్థుల శ్రీకారం

హైదరాబాద్,జూన్ 13,ప్రభాతవార్త: ఇంజనీరింగ్ విద్యార్థులు నూతన ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టారు. వివిధకళాశాలల్లో చదివిన వీరంతా ఏకమైన ఎథోధ్వజ పేరుతో ఓసంస్థను స్థాపించి వారి ఆవిష్కరణలకు బస్సును ఎంపిక చేసుకున్నారు. దానికి ప్యూచరస్టిక్ ల్యాబ్ ఆన్‌వీల్ (ప్లో) అని పేరు పెట్టారు. సోలర్ పవర్‌ద్వారా ఆవిష్కరణలకు జీవం పోస్తున్నారు. ఈమొబైల్ లాబరేటరీ ద్వారా కట్టింగ్ ఎడ్జ్ టెక్నాలజీ, రోబోటిక్స్, ఏఆర్, విఆర్, డ్రోన్ టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, మెకానికల్ లెర్నింగ్, 3డ్రీ ప్రింటింగ్ ,హోలోగ్రామ్ వంటి ఆవిష్కరణలు బస్సులోనే రూపకల్పన చేస్తున్నారు. ఈనేపథ్యంలో ఈ నెల 10న సిఎం రేవంత్‌రెడ్డి రవీంద్రభారతిలో బస్సును ప్రారంభించారు. ఈ సందర్భంగా గురువారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సిఈవో మధులాష్‌బాబు, సిటివో పవన్‌కుమార్, మౌనిక మాట్లాడుతూ ఐదోతరగతి పిల్లలకు ఆవిష్కరణలను పరిచయం చేసి వారిచేత తయారు చేయిస్తామన్నారు. నెలరోజులపాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని పాఠశాలలు తిరిగి ఇంజనీరింగ్ ఆవిష్కరణలపై అవగాహన కల్పిస్తామని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి ఒక్కరి బాధ్యత

బేగంపేట టిటిఐ ఎసిపి శంకరరాజు

మాట్లాడుతున్న శంకరరాజు

బేగంపేట జూన్ 13,ప్రభాతవార్త : వాహనదారులు సురక్షితమైన వేగంతో ప్రయాణిస్తే అనుకోకుండా ప్రమాదం జరిగినా దాని తీవ్రత తగ్గుతుందని బేగంపేట టీటీఐ ఏసీపీ జి.శంకరరాజు అన్నారు. గురువారం మింట్ కాంపౌండ్‌లోని టీఎస్ పిడీసీఎల్ సిబ్బందికి రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై బేగంపేట ట్రాఫిక్ ట్రయినింగ్ ఇనిసిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహనా కార్యక్రమంలో ఏసీపీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిగ్నల్ జంప్‌చేయడం అనేది చాలా ప్రమాదమన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ అనేది ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అందుకోసం రోడ్డుపైన ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలని ఆయన పిలుపు నిచ్చారు. నిర్లక్ష్యమైన డ్రైవింగ్ వారి కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగులుస్తుందని, రోడ్‌పైన డ్రైవింగ్ చేసే సమయంలో నిర్లక్ష్యంగా ఉండవద్దన్నారు. హైదరాబాద్ నగర పోలీసు పరిధిలో 2023లో 65,413, 2022లో 42,261 సిగ్నల్ జంపింగ్ కేసులు నమోదయ్యాయన్నారు. ప్రతి ఒక్కరూ జంక్షన్లకు చేరుకునే సమయంలో వారి వాహనాల వేగాన్ని నియంత్రించాలన్నారు. యూటర్న్ చేసే సమయంలో వ్యతిరేక దిశలో వచ్చే వాహనాలను గమనించుకున్న తర్వాత ట్రాఫిక్ లేదని నిర్ధారించుకున్న తర్వాతనే తమ వాహనాలను మలుపు తిప్పాలన్నారు. రెడ్ లైట్లతో సహా ట్రాఫిక్ సిగ్నల్స్ కోసం అప్రమత్తంగా ఉండాలన్నారు. కొంత మంది నగర వాసులు ట్రాఫిక్ నిబంధనలను యదేశ్చగా ఉల్లంఘిస్తూ వారు ప్రమాదాల బారిన పడటమే కాకుండా ఇతరులను కూడా ప్రమాదాలకు గురిచేస్తున్నారని,అలాంటి వారి కోసం జంక్షన్ల వద్ద తమ సిబ్బందితో పర్యవేక్షిస్తున్నామన్నారు. వాహనాలు నిర్లక్ష్యంగా నడప వద్దని నిండు ప్రాణాలను తీసుకోవద్దని ఏసీపీ శంకరరాజు సూచించారు. ఈ కార్యక్రమంలో 400 మంది సిబ్బంది పాల్గొన్నారు. టీఎస్‌పీడీసీఎల్ జాయింట్ సెక్రటరీ సిహెచ్ ప్రభాకర్, జిఎం బీఆర్ నాయక్,అడిషినల్ ఎస్పీ సీవిడీ పి.నారాయణ, హీరో మోటార్స్ శ్రావణ్‌కుమార్,సాధిక్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాయిబాబా

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును పునరుద్ధరించాలి

ముషీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త:

ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును పునరుద్ధరించాలని టీడీపీ సికింద్రాబాద్ పార్లమెంట్ అధ్యక్షులు పి.సాయిబాబా ఏపీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం లోయర్‌ట్యాంక్ బండ్‌లోని టీడీపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏపీలో ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును గత ప్రభుత్వం వైఎస్సార్ హెల్త్ యూనివర్సిటీగా మార్చిందని, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరును మార్చి తెలుగువారి ఆత్మగౌరవాన్ని అవమానించారని గుర్తుచేశారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన చంద్రబాబునాయుడు గత ప్రభుత్వ పాలనలో జరిగిన అనేక దౌర్భాగ్యపనులను సరిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శులు నల్లెల్ల కిషోర్, బాలరాజ్‌గౌడ్, ఎస్.ప్రకాష్, యాదగిరిరావు, బి.రాజు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో వ్యభిచార ముఠా.. ముగ్గురి అరెస్ట్

హైదరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త: హైదరాబాద్‌లో వ్యభిచార ముఠా గుట్టురట్టయింది. ఇతర ప్రాంతాల నుంచి నగరానికి ఆడవాళ్లను తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్న ముగ్గురు నిందితులను టాస్క్‌ఫోర్స్ పోలీసులు బుధవారం అర్ధరాత్రి అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే, ఎస్ఆర్‌నగర్, జూబ్లీహిల్స్ ప్రాంతాలలో వ్యభిచారం నిర్వహిస్తున్నట్లు విశ్వనీయ సమాచారం రావడంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు రంగంలోకి ద



కాలనీ వాసులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ వివేకానంద

కమిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలి

పేట్‌బషీరాబాద్, జూన్ 13, ప్రభాతవార్త : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఎంఎన్‌రెడ్డి నగర్ కాలనీలో నిర్మాణంలో ఉన్న కమిటీ హాల్‌కు ఇంకో అంతస్తు కోసం నిధులు ఇవ్వాల్సిందిగా కాలనీ వాసులు గురువారం ఎమ్మెల్యే కేపీ వివేకానందను కోరారు. ఈ సందర్భంగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కాలనీలో జరుగుతున్న పలు అభివృద్ధి పనుల గురించి వారికి వివరించారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు సంపత్‌గౌడ్, కాలనీ జనరల్ సెక్రటరీ రవీందర్‌గౌడ్, కోశాధికారి కరుణాకర్‌రెడ్డి, సలహాదారులు సత్యంరామ్, కో క్యాషియర్ బాబిరెడ్డి, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, వెంకటేష్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రసన్నాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

1వ వార్డు చిన్నతోకట్టలో పూజలు చేస్తున్న జంపనప్రతాప్

కంటోన్మెంట్, జూన్ 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ 1వ వార్డు చిన్నతోకట్టలో ప్రసిద్ధిగాంచిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో గురువారం 2వ వార్షికోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ పాల్గొని పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు టిఎన్.మురారీ, జగన్నాథం, జాజుల క్రాంతి, వరప్రసాద్, నాగరాజుయాదవ్, ముఖేశ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి

ప్రభుత్వ పాఠశాలను తనిఖీ చేసిన కార్పొరేటర్ కొంతం దీపిక

అడ్డగుట్ట,జూన్ 13 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చి ఆదర్శ పాఠశాలలుగా మార్చేందుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలని ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని మోండా డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక తెలిపారు. గురువారం మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్‌నగర్, ఆదయ్యనగర్, వెస్ట్ మారేడ్‌పల్లి, మోండా మార్కెట్ హైస్కూళ్లను ఆమె తనిఖీ చేసి వసతులను పరిశీలించారు. పాఠశాలల్లో విద్యుత్, మంచినీరు, టాయిలెట్స్,సక్రమంగా ఉండే విధంగా చూసుకోవాలని ఆమె హెచ్ఎంలకు సూచించారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్లు నాగజ్యోతి, రాజేశ్వరి, నరిస్హారెడ్డి, పుష్పలత, బిజెపి నాయకులు చిన్న వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

సుబ్రమణ్యస్వామి దేవాలయం హుండీ లెక్కింపు

అడ్డగుట్ట, జూన్ 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్ వెస్ట్ మారేడ్‌పల్లిలో ప్రసిద్ధిగాంచిన శ్రీసుబ్రమణ్యస్వామి దేవాలయంలో హుండీ లెక్కింపు జరిగింది. దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ అండాలు, ఈఓ అరుణకుమారి, ప్రధాన అర్చకులు రాజేశ్వరశర్మ, ట్రస్ట్ బోర్డు మాజీ మెంబర్ చొల్లేటి రమేశ్,భక్తుల సమక్షంలో హుండీ లెక్కింపు జరిగింది. హుండీలో 2.18 లక్షల ఆదాయంతోపాటు 14తులాల బంగారు అభరణాలు వచ్చినట్లు అరుణకుమారి తెలిపారు.

అప్రమత్తంగా ఉండండి

ఎమ్మెల్యే రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్, జూన్ 13 ప్రభాతవార్త: వర్షా కాలంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కోరారు. గురువారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని కొత్తబస్తీ, జనప్రియ తదితర లోతట్టు ప్రాంతాలులోని నాలాలను కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి వివిధ శాఖల అధికారులుతో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు. నాలాలు పూడికతీత పనులను సత్వరం చేపట్టాలని ఆదేశించారు. వేసవి కాలంలోనే పూర్తి స్థాయిలో నాలాలు పనులు చేపట్టి ఉండాల్సిందని అభిప్రాయ పడ్డారు. అసంపూర్తిగా పనులు జరిగిన నేపథ్యంలో చిన్నపాటి వర్షానికే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేశాఖ ఎడిఇ రవీంద్ర, జిహెచ్ఎంసి ఇఇ శ్రీకాంతి, డిఇ కార్తీక్, ఎఇ రవళి, రాధిక, వరుణ్ బిఆర్ఎస్ నేతలు దోలి రమేష్, పరమేష్, పవన్, శోభన్, వెంకటేష్ యాదవ్, సురేష్, మహేష్, జావిద్, గిరి తదితరులు పాల్గొన్నారు.

కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి

హైదరాబాద్, జూన్ 13,ప్రభాతవార్త: ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్ని కల్లో భువనగిరి పార్లమెంట్ ఇంచార్జ్‌గా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలుపు బాధ్యతలను భుజాలపైవేసుకుని అత్యధిక మెజార్టీ తో ఎంపిని గెలిపించిన కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి వెంటనే మంత్రి పదవి ఇవ్వాలని తెలంగాణ ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా యాదగిరి డిమాండ్ చేశారు. గురువారం కోమటిరెడ్డి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి భువనగిరిలో కాంగ్రెస్‌ను గెలిపించినందుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నక్కా యాదగిరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో పార్లమెంట్‌లో ఆయన చేసిన పోరాటం కీలక మైందన్నారు. గతంలో రాజగోపాల్‌రెడ్డి ఎంపిగా, ఎమ్మెల్సీగా రెండోసారి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నాడన్నారు. త్వరలో జరగబోయే మంత్రివర్గ విస్తరణలో కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రిపదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రతినిధులు ఎం.నర్సిరెడ్డి, రాజు మహారాజు, నేమాల బెనర్జీ, మాజీ జెడ్పీటిసి మేతర్ యాదయ్య, రాపోలు యాదగిరి, చిట్యాల రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజగోపాల్ రెడ్డిని బొకేతో సన్మానిస్తున్న నక్కా యాదగిరి, నర్సిరెడ్డి

ప్రజా సమస్యల పరిష్కారంలో బాధ్యతగా వ్యవహరిస్తాం

కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జీ బండి రమేష్

కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 13, ప్రభాతవార్త

ప్రజా సమస్యల పరిష్కారంలో అటు ప్రభుత్వానికి ఇటు ప్రజలకు వారధిగా ఉంటామని కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జీ బండి రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గంలో స్థానిక సమస్యల పరిష్కారం కోసం కాంగ్రెస్ నాయకులు, అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అభిలాషఅభినవ్‌ని గురువారం కూకట్‌పల్లి జోనల్ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో నాలాలు డ్రైన్లు పొంగిపొర్లుతున్నాయని వాటికి సైడ్ వాల్స్ దానిపైన స్లాబ్ వేయడం నాలాల్లో పూడిక తీయడం వంటి పనులపై బండి రమేష్ కమీషనర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆమె సానుకూలంగా స్పందించినట్లు రమేష్ తెలిపారు. సమస్యల పరిష్కారంలో స్థానిక సంక్షేమ సంఘాలు ప్రభుత్వ అధికారులకు సహకరించాలని జోనల్ కమిషనర్ నాయకులకు సూచించారు. వీటితోపాటు నియోజకవర్గంలో కూరగాయల మార్కెట్లు ఏర్పాటు, చెత్త తరలింపు, పారిశుధ్య నిర్వహణ వంటి సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు. అధిక నిధులు అవసరమైన పక్షంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి తాము సమకూర్చగలమని పేర్కొన్నారు. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ, బి బ్లాక్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

జోనల్ కమిషనర్‌తో సమావేశమైన కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్

ఎమ్మెల్యే గాంధీతో మాట్లాడుతున్న కాలనీవాసులు

ఎమ్మెల్యేను కలిసిన కాలనీ వాసులు..

కెపిహెచ్‌బి కాలనీ, జూన్ 13, ప్రభాతవార్త : కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని అస్‌బెస్టాస్‌కాలనీకి ఆర్టీసీ బస్‌సౌకర్యం కల్పించిన సందర్భంగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీని వారి నివాసంలో కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ 41సి ఆర్టీసి బస్ సౌకర్యం గురువారం నుండి అస్‌బెస్టాస్ కాలనీ నుండి అఫ్జల్‌గంజ్ వరకు రవానా సౌకర్యం కలదని, కాలనీ వాసులు, చుట్టు ప్రక్కల కాలనీ వాసులు ప్రజలందరూ ఈ రోజు నుండి బస్ సౌకర్యం సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక చొరవతో బస్ సౌకర్యం కల్పించినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేకకృతజ్ఞతలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ నరేష్, వైస్‌ప్రెసిడెంట్ నర్సింలు, జనరల్ సెక్రటరీ మహమ్మద్ హుస్సేన్, జాయింట్ సెక్రటరీ రఫీక్, ట్రెజరర్ పుష్ప, అబ్దుల్ తదితరులు పాల్గొన్నారు.

ఒయులో టిడిపి విజయోత్సవ సంబురాలు

గెలుపు చిహ్నంగా పనువురంగు బెలూన్లను గాల్లోకి వదిలిపెడుతున్న నేతలు

తార్నాక, జూన్ 13 ప్రభాతవార్త: ఏపిలో టీడీపి ఘనవిజయం సాధించిన సందర్భంగా గురువారం ఓ.యూ ఆర్ట్స్‌కాలేజ్ ప్రాంగణంలో చంద్రబాబు నాయుడు ఫ్యాన్స్ అసోసియేషన్, స్కూల్ ఆఫ్ సీబీఎన్ జాతీయ అధ్యక్షులు తలారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వందలాది మంది విద్యార్థులు, స్థానికులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి టీడీపీ జాతీయ అధికార ప్రతినిధి నన్నూరి నర్సిరెడ్డి, సికింద్రాబాద్ టీడీపీ ఇంచార్జి వల్లూరపు శ్రీనివాస్ కుమార్, కాట్రగడ్డ ప్రసూన తదితరులు హాజరై విజయోత్సవ సంబురాల్లో పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణాలో పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి జరుగుతుందన్నారు. ఇక్కడ పార్టీ అధికారంలో లేకున్నా తాము పార్టీలోనే ఉన్నామని చెప్పారు. అనంతరం తలారీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసమే పనిచేసే నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. వైఎస్సార్ సీపి ప్రభుత్వం బాబును జైలుకు పంపించినా బయటకు వచ్చి ప్రజల ఆశీర్వాదం పొందారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు గండికోట విజయ్‌కుమార్, సీబీఎన్ ఫ్యాన్స్ వేమూరి నరేష్, గణేష్ యాదవ్, గొపయ్య, గోపి, సాయి, నాగరాజు, ఓ.యూ ఉద్యోగులు బియాని జ్ఞానేశ్వర్, శివశంకర్, వవిజయ్ కుమార్, అక్బర్ బేగ్, రాఖేష్, రాముతో పాటు పలువురు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాల కూల్చివేత

నార్సింగి, జూన్ 13 ప్రభాతవార్త : నార్సింగి మున్సిపల్ పరిధిలోని శంకర్ హిల్స్, సాయితులసీ లేఔట్‌లలో వెలిసిన అక్రమ నిర్మాణాలపై హెచ్ఎండిఏ, టౌన్‌ప్లానింగ్ అధికారులు సంయుక్తంగా కొరఢా ఝుళిపించారు. మూడు నిర్మాణాలలోని ఐదారు శ్లాబులను గ్యాస్ కట్టర్లు, జేబీలను ఉపయోగించి కూల్చి వేశారు. జి+2 అనుమతిని పొంది ఏకంగా జీ+6,7 అంతస్థులను నిర్మించడం జరిగింది. సమాచారం అందుకున్న నార్సింగి మున్సిపల్ టౌన్‌ప్లానింగ్ అధికారులు హెచ్ఎండిఏ అధికారులకు తెలిపారు. ఇరువురూ కలిసి గురువారం ఉదయం కూల్చివేతలు చేశారు. ఈ సందర్భంగా నార్సింగి మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు, బిల్డర్లు ఎవరైనా మున్సిపల్ నిబంధనల మేరకే ఇళ్లు నిర్మించాలని, అనుమతులు పొందిన దానికంటే అదనంగా నిర్మాణాలు చేపడితే నిర్దాక్షిణ్యంగా కూల్చివేస్తామని స్పష్టం చేశారు. పొరులంతా మున్సిపల్ నిబంధనలకు లోబడే నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు.

బస్సుల అక్రమ పార్కింగ్‌ను నివారించండి

బేగంపేట జూన్ 13 ప్రభాతవార్త : బేగంపేట బాలంరాయి కమాన్ వద్ద ఇతర రాష్ట్రాలకు చెందిన ప్రయివేటు బస్సుల అక్రమ పార్కింగ్‌ను నివారించాలంటూ బేగంపేట ఏసీపీ గోపాలకృష్ణమూర్తికి ఇటుక గోపీమాదిగ, దండు మారెమ్మ దేవాలయ సభ్యులు గుండం రమేష్, ఈపూరు వినోద్‌కుమార్, మురళీగౌడ్, మధుసూధన్‌రావు, ఉమేష్ తదితరులు ఫిర్యాదు చేసారు. కొద్ది రోజుల క్రితం గుర్తు తెలియని వాహనం ఢీకొని దండు మారెమ్మ కమాన్ పై భాగం ధ్వంసమైంది. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని గుర్తించాలని, ప్రైవేటు బస్సులు బాలంరాయి కమాన్ వద్ద నిలిపి ఉంచడం వల్ల బస్తీ వాసుల రాక పోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుందని, ఆ ప్రాంతంలో బస్సులు నిలపకుండా ఉండేలా చర్యలు తీసుకోవాలని వారు ఏసీపీ ని కోరారు. బస్సుల అక్రమ పార్కింగ్‌తో పాటు పరిసరాలను అపరిశుభ్రంగా చేస్తున్నారని, ప్రైవేటు బస్సుల అక్రమ పార్కింగ్ ను నివారించి బస్తీ వాసుల కు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు ఏ సీ పీ ని కోరారు. స్పందించిన ఏసీపీ గోపాల కృష్ణమూర్తి తగిన చర్యలు తీసుకుంటానని వారికి తెలియజేసారు.

ఇష్టంగా చదువుకొని ఉన్నత స్థానాలు పొందాలి : పద్మావతి

నార్సింగి, జూన్ 13 ప్రభాతవార్త :

విద్యార్థులు ఇష్టంగా చదువుకొని జీవితంలో ఉన్నత స్థానాలను పొందాలని బండ్లగూడ జాగీర్ కార్పోరేటర్ క్యాతం పద్మావతి పాపయ్య యాదవ్ పేర్కొన్నారు. గురువారం బండ్లగూడలోని పిఅండ్‌టీ కాలనీలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో చిన్నారులకు దుస్తులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సర్కారు బడుల్లో నిరుపేద బడ్డలే అధికంగా చదువుతున్నారని, వీరి విద్యాభివృద్ధికి ఆర్థికంగా స్థిరపడ్డ వాళ్లు చేయూతనివ్వాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం యూనిఫాంలు, పుస్తకాలు పంపిణీ చేస్తుందని, స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు వచ్చి షూస్, స్కూల్ బ్యాగులు, కంపాస్‌లు, నోటు పుస్తకాలు ఇప్పిస్తే పేద విద్యార్థులకు మేలు చేసినట్లవుతుందన్నారు. ప్రతీఏటా ఈ బాధ్యతను తీసుకొని ముందుకు వెళ్తున్నామని, ఈ సంవత్సరం సైతం దాతలను తీసుకు వచ్చి విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేయిస్తామని పద్మావతి హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

పవర్‌బోర్ వెల్ పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

నీటి ఎద్దడి నివారణకు చర్యలు

ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్,జూన్ 13 ప్రభాతవార్త: కంటోన్మెంట్‌లో మంచినీటి సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే ఎన్.శ్రీగణేష్ తెలిపారు. గురువారం 5వ వార్డు సంజీవయ్య నగర్‌లో రూ.5లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న పవర్‌బోర్ వెల్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటోన్మెంట్‌లో సమస్యలు లేని బస్తీలుగా మార్చేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజాధనం వృధా కాకుండా అవసరం ఉన్న చోట బోర్‌వెల్స్‌ను వేస్తున్నామన్నారు. కంటోన్మెంట్‌లో వారసత్వ రాజకీయాలు జరగవన్నారు. ఉప ఎన్నికల్లో ఓడిపోయినా కొందరికి మత్తు దిగలేదన్నారు. వారి సొంత నిధుల నుంచి ఏమైనా అభివృద్ధి కార్యక్రమాలు చేపడితే పనులు ప్రారంభించుకుంటే ఎలాంటి అభ్యంతరం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సురవి శ్యాంసుందర్ రెడ్డి, సి.సంతోష్ యాదవ్, గంట రాజు, సంకి రవిందర్, గుజ నాగేందర్ యాదవ్, భాస్కర్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

న్యూ వాసవీ నగర్‌లో...

కంటోన్మెంట్ అసెంబ్లీ ఉపఎన్నికల్లో శ్రీగణేష్ ఘన విజయం సాధించినందుకు గురువారం న్యూ వాసవీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు మహేశ్, వినేయ్, రాములు, శశి,కిషన్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తేలుకుంట సతీష్ గుప్త, రేపాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

కాంబోడియా జూనియర్ ఛాంబర్ సదస్సులో పాల్గొన్న జెసిఐ జోన్ చైర్మన్ రాజు

చిక్కడపల్లి, జూన్ 13 ప్రభాతవార్త: కాంబోబోడియాలో జరిగిన దక్షిణ ఆసియా 20దేశాల ఎఎస్‌పిఏసి సదస్సులో జూనియర్ ఛాంబర్ ఇంటర్నేషనల్ ఇండియా జేఏసీ జోన్-12 తరఫున జెసిఐ జోన్ చైర్మన్ జివిఎన్.రాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగరానికి గురువారం విజయవంతంగా సదస్సులో పాల్గొని తిరిగి వచ్చిన సందర్భంగా ఛాంబర్ రాష్ట్ర కార్యాలయంలో సభ్యులు ఘనంగా సత్కరించారు. నాయకత్వ లక్షణాలు పెంపొందించే లక్ష్యంతో ఈ సదస్సులో ప్రపంచంలోని 20దేశాల జాతీయ అధ్యక్షులు పాల్గొనగా కాంబోడియా ప్రధానమంత్రి హున్ మానెట్ ప్రారంభించారు. ఈ సదస్సులో జేసీఐ జోన్-12 అధ్యక్షుడు గోవింద్ కాకాని, జాతీయ ఉపాధ్యక్షుడు వినయ్ మెహతా, హైదరాబాద్ నగరం పాల్గొనగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి జోన్ చైర్మన్ పొలిశెట్టి మధుబాబు, జేసిఐ సలహాదారు కెవి.రావు పాల్గొన్నారు. వివిధ దేశాలు జరిపిన సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా భారతదేశం తరఫున మిమిక్రిని జివిఎన్.రాజు ప్రదర్శించి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు.

వట్టినాగులపల్లికి ఆర్టీసి బస్సులు నడుపాలి

నార్సింగి, జూన్ 13 ప్రభాతవార్త : గండిపేట మండల పరిధిలోని వట్టినాగులపల్లి గ్రామానికి ఆర్టీసి బస్సులు నడపాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు శేఖర్, బుదాల అరుణ్ కుమార్‌ముదిరాజ్, తదితరులు హెచ్‌సియు బస్‌డిపో మేనేజర్ మురళీరెడ్డికి వినతిపత్రంను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వట్టినాగుల పల్లి గ్రామానికి ఆర్టీసి బస్సులు రాకపోవడం వలన స్థానిక పేదలు లింగంపల్లి, పటాన్ చెరువు, కూకట్‌పల్లి తదితర ప్రాంతాలకు వెళ్లేందకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. దినసరి కూలీలు, పేదలు ఆర్టీసి బస్సులు రాక పోవడంతో ఆటోలలో వెళ్లలేక నరకయాతన పడుతున్నారన్నారు. కేవలం ముగ్గురు కూర్చోవాల్సిన ఆటోలలో 7 మందిని కూర్చోబెట్టుకుంటున్నారని, లేదంటే ఆటో ముందుకు కదులడం లేదన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో కుమ్మరి శేఖర్, సోమయాల మల్లేష్ ముదిరాజ్, మొద్దు సాయి రామ్ ముదిరాజ్, కొండె సాయి యాదవ్, బాపన్ సాయి తివారి తదితరులు పాల్గొన్నారు.

BEFORE THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATION HYDERABAD, (SOUTH)
ARB/CF. No. 24 OF 2024

Between: -
M/s. Suman Chit Fund Pvt. Ltd. .... Disputant
AND
MANIKYALA RAO. U & Others ...Opponents

1. MANIKYALA RAO. U , S/O DURGA RAO.U, A/A 43 YEARS PLOT NO.102, GREEN SPACE, LOTUS YENDMURI LAYOUT, GAJULA RAMARAM, HYDERABAD. ...Opponent No.1
2. RAVINDRA BABU V, S/O NANCHARAIAH .V A/A 48 YEARS PROPRIETOR, M/S. REAL PACKS, PLOT.NO:C-29, GANDHI NAGAR CIE, IDA JEEDIMETLA, HYDERABAD ...Opponent No.2
3. SITARAMAYYA T, S/O SATYANARAYANA.T A/A 39 YEARS MANAGER, DEPT.ANALYTICAL RESEARCH & DEVELOPMENT, HETERO LABS LTD PLOT.NO:B 80 & 81 APIE , BALA NAGAR, HYDERABAD ...Opponent No.3
4. KOTESWAR RAO V S/O RAMAIAH .V A/A 66 YEARS PROPRIETOR, M/S.SRILAKSHMI PACKAGING INDUSTRIES, PLOT.NO:94/1 , GIRI NAGAR, IDA JEEDIMETLA, HYDERABAD ...Opponent No.4
5. SURESH B S/O KRISHNA MURTHY.B A/A 47 YEARS PROPRIETOR, SRI SAKTHI ENTERPRISES, PLOT.NO:4-41-496/1, PAPI REDDY NAGAR , JAGADGIRIGUTTA, HYDERABAD ...Opponent No.5
6. SRINIVAS RAO D S/O VITAL RAO .D A/A 57 YEARS H.NO:8-67/10, SRINIVAS NAGAR , CHINTAL, HYDERABAD ...Opponent No.6
7. NAGA LAKSHMI V.V, W/O. RAVINDRA BABU.V A/A 46 YEARS H.NO:48-447/3/1, GANESH NAGAR , CHINTAL, HYDERABAD ...Opponent No.7
8. SAI SANTOSH D, S/O SRINIVAS RAO.D A/A 29 YEARS H.NO:8-67/10, SRINIVAS NAGAR , CHINTAL, HYDERABAD ...Opponent No.8 ....Opponents

Please take notice that the above dispute is filed against you for Recovery of Rs. 396809.00 (Rupees Three Lakh Ninety-Six Thousand Eight Hundred Nine Rupees zero Paise Only) and the same is posted 09-07-2024 for your appearance before the office of the Deputy Registrar of Chits / Arbitrator, Erragadda, Hyderabad At 3:00 P.M if you fail to attend the office of Deputy Registrar of Chits/ Arbitrator on that day the matter will be heard and decided exparte

(BY ORDER OF THE DY. REGISTRAR OF CHITS/ARBITRATOR)
Foreman / Branch Manager
M/s. Suman Chit Fund (P) Ltd
Ameerpet Branch,
Ameerpet, Hyderabad.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

EE-డివిజన్ 16/EE/డివిజన్ 16//(SBZ)/GHMC నిట్ నం.08/cir-16/Engg.DIV-16/SBZ/GHMC/2024 తేది: 12.06.2024, పని పేరు: GHMC, సికింద్రాబాద్ జోన్, అంబర్‌పేట సర్కిల్-16లో సివిల్ పనులు. మొత్తం టెండర్ సొమ్ము: రూ.39.50 లక్షలు. క్ర.సం.1 నుండి 8. ప్రారంభ తేది: 13.06.2024 మ.3.00 గం. నుండి. బిడ్ స్వీకరణకు చివరి తేదీ, సమయం: 15.06.2024 మ.3.00 గం. వద్ద. శ్రీ బి.వి.ఎస్. రాజు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, సర్కిల్-16 అంబర్‌పేట, సికింద్రాబాద్ జోన్ GHMC సెల్: 6309920591/6309919062. సంబంధిత EE చిరునామా: డివిజన్-16, SBZ-GHMC అబిడ్స్, GHMC. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డివిజన్-16, SBZ, GHMC
DIPR.No.536-PP/CL/Advt/1/2024-25, తేది: 13.06.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

నిట్ నం: 06/GHMC/MPT/EE/2024-25,
పని సంఖ్య: సివిల్ పని (2). అంచనా మొత్తం/ECV : రూ. 61.30 లక్షలు. బిడ్స్ స్వీకరణ ప్రారంభ/చివరి తేదీలు, సమయం : 13.06.2024 మ.3.00గం., 18.06.2024 ఉ.11.15గం. అధికారి పేరు మరియు చిరునామా : శ్రీ పి.సత్యనారాయణ, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, GHMC, మూసాపేట్ సర్కిల్-23, సెల్ నెం. 9989930362. తదుపరి వివరాలను ఇ-ప్రొక్యూర్‌మెంట్ www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మూసాపేట్ డివిజన్-23, GHMC.
DIPR.No.547-PP/CL/Advt/1/2024-25 తేది: 13.06.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

'ఇ' ప్రొక్యూర్‌మెంట్ నోటీస్ నెం. 03/EE/CIRCLE-17/KZ/GHMC/2024-25, తేది: 12.06.2024
నిట్ నెం. పైన పేర్కొన్నది. పనిపేరు: సివిల్ పనులు (03నం.లు). అంచనా మొత్తం/ECV : రూ.84.00 లక్షలు. డౌన్‌లోడ్ ప్రారంభ/ముగింపు తేదీలు, సమయం : క్ర.సం.01 నుండి 03 వద్ద పనులకు, 15.06.2024 మ.12.00గం. నుండి 18.06.2024 మ.12.00గం. వరకు మాత్రమే. అధికారి పేరు, చిరునామా : ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, GHMC. తదుపరి వివరాలకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ https://www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఇ-మెయిల్ చిరునామా : eec17.ghmc@gmail.com మొబైల్ నెం. 7337557246.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్-17, K.Z, GHMC.
DIPR.No.549-PP/CL/Advt/1/2024-25 తేది: 13.06.2024

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ GHMC

నిట్ నెం. 4/EE5/SRNR/GHMC/2024-25, తేది: 13.06.2024
పనిపేరు: "CC రోడ్డు మరియు UGD నిర్వహణ" యొక్క పనులు (4) నంబర్ల కొరకు. అంచనా మొత్తం : రూ. 102.10 లక్షలు. బిడ్స్ స్వీకరణకు చివరి తేది, సమయం : 19.06.2024 మ.3.01 గం. అధికారి పేరు చిరునామా సెల్ నెం: శ్రీ కె. శ్రీనివాస్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC. (M) 9989930602. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http://www.eprocurement.telangana.gov.in వద్ద చూడవచ్చును.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సరూర్‌నగర్ సర్కిల్-5, GHMC.
DIPR.No.600-PP/CL/Advt/1/2024-25 తేది:

నత్తనడకన హైలెవెల్ బ్రిడ్జి పనులు... ఇబ్బందుల్లో వాహనదారులు

అసంపూర్తిగా నిలిచిపోయిన హైలెవెల్ బ్రిడ్జీ

ప్రత్యామ్నాయ మట్టిరోడ్డులో వాహనాల రాకపోకలు

చాకలివాగుపై కొనసాగుతున్న రేలింగ్ పనులు

గండిచెరువు రోడ్డుకు సమీపంలో బ్రిడ్జీకి అడ్డుగా పోసిన మట్టికుప్ప

హయత్‌నగర్, జూన్ 9 ప్రభాతవార్త: అధికారుల పర్యవేక్షణా లోపాలకు కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం తోడవడంతో కోట్ల రూపాయలతో చేపట్టిన అభివృద్ధి పనులు సకాలంలో పూర్తికాక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పెద్దఅంబర్‌పేట నుంచి కోహెడ వెళ్లే మార్గంలో ఏడాది కాలంగా కొనసాగుతున్న హైలెవెల్ బిడ్జి నిర్మాణం దీనికి ఉదాహరణగా చెప్పవచ్చు. ప్రతి ఏడాది వర్షాకాలంలో పెద్దఅంబర్‌పేట-కోహెడ మార్గంలో చాకలివాగు మీదుగా వర్షపు నీరు పొంగి పొర్లుతూ ప్రమాదకంగా మారుతుంది. మునుగనూర్, తొర్రూర్‌తో పాటు జీహెచ్ఎంసీ పరిధిలోని కాలనీల వరదనీరు భారీగా రోడ్డుమీదుగా ప్రహహిస్తుండడంతో వాహనాల రాకపోకలు నిలిచిపోతుంటాయి. పలుమార్లు వరద లో పశువులు సైతం కొట్టుకుపోయాయి. దీంతో పెద్దఅంబర్‌పేట గ్రామస్థులు ప్రమాదాల నివారణ కోసం కల్వర్టు ప్రాంతంలో హైలెవెల్ బ్రిడ్జి ఏర్పాటు చేయాలని గత ప్రభుత్వ హయాంలో ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డికి పలుమార్లు విన్నవించారు. ఎట్టకేలకు ఆమార్గంలో రెండు హైలెవెల్ బ్రిడ్జిల నిర్మాణం కోసం ప్రభుత్వం 5.45 కోట్ల రూపాయలను మంజూరు చేసింది. స్థానిక ప్రజా ప్రతినిధులు వెంటపడగా అధికారులు పనులైతే ప్రారంభించారు. అంతవరకు బాగానే ఉన్నా... ఏడాది కాలంగా పనులు నత్తనడకన సాగుతున్నాయి. వరదనీరు వెళ్లే మార్గంలో పిల్లర్లు, వంతెన కప్పు పూర్తయినా... మిగతా పనులు పూర్తికాలేదు.

ప్రభుత్వం మారింది... పనులు నెమ్మదించాయి... గత ప్రభుత్వ హయాంలోనే బ్రిడ్జీ పనులు ప్రారంభం కాగా... ఎన్నికలకు ముందు మరోసారి స్థానిక ఎమ్మెల్యే సదరు పనులకు శంకుస్థాపన చేశారు. ఎలాగోలా పనులు పూర్తవుతాయనుకునే లోగా ప్రభుత్వం మారింది. దీంతో పనులు నెమ్మదించాయి. హైలెవెల్ బ్రిడ్జీ నిర్మాణ పనుల కారణంగా వాహన దారులకోసం పక్కనుంచి ప్రత్యామ్నాయ రోడ్డు ఏర్పాటు చేశారు. అయితే... భూస్వభావం కారణంగా భారీ వాహనాలు అటుగా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. ఇక దుమ్ము, బురద కారణంగా వాహనదారులు ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. జూన్ మొదటి వారంలోనే వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ఈఏడాది కూడా వాహనదారులకు తిప్పలు తప్పేలా లేవు. మరోసారి వరదల కారణంగా రోడ్డుపై రాకపోకలు నిలిచిపోతే వాహనదారులు కనీసం ఐదారు కిలోమీటర్ల దూరంలోని ఔటర్ రింగురోడ్డు సర్వీస్‌రోడ్డు మీదుగా రాకపోకలు సాగించాల్సి వస్తోంది. రెండు హైలెవెల్ బ్రిడ్జీలకు రేలింగ్, ఇతర పనులను త్వరితగతిన పూర్తిచేసి నెలరోజుల్లో బ్రిడ్జీని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ పాఠశాలలో మరమ్మతు, అభివృద్ధి పనుల పరిశీలన : మేయర్ పారిజాత

పాఠశాల భవనంపై ఏర్పాటు చేసిన ట్యాంకును పరిశీలిస్తున్న మేయర్ పారిజాత

సరూర్‌నగర్, జూన్ 13 ప్రభాతవార్త: బడంగ్‌పేట్ కార్పొరేషన్ కుర్మల్‌గూడ జెఎన్ఎన్‌యుఆర్ఎంకాలనీలో త్వరలో ప్రారంభోత్సవం జరుగనున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మరమ్మతు, అభివృద్ధి పనులను గురువారం మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలో తిరిగి చేపడుతున్న పనులతో పాటు బిల్డింగ్‌పై ఏర్పాటు చేసిన ట్యాంకులను పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పేద విద్యార్థులకోసం జెఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో పాఠశాల ఏర్పాటుకు సహకరించిన జిల్లా కలెక్టర్‌కు, జిల్లా విద్యాధికారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాలాపూర్ మండల విద్యాధికారి కృష్ణయ్య, కార్పొరేషన్ డిఇఇ జ్యోతిరెడ్డి,నాయకులు టేకుల చిన్న మల్లారెడ్డి, బొద్రమోని రమేష్‌ముదిరాజ్, జంపయ్య, సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు

ప్రజా సమస్యలు తెలుసుకుంటున్న ఎం.పరమేశ్వర్‌రెడ్డి తదితరులు

ఉప్పల్, జూన్ 13 ప్రభాతవార్త : ప్రజా సమస్యల పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ ఎం.పరమేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా ఉప్పల్‌లో పలువురు స్థానికుల నుంచి పలు వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో ప్రజలు తమ సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నేతలు, స్థానికులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి : మధుకర్‌రెడ్డి

కాలనీవాసులతో మాట్లాడుతున్న మధుకర్‌రెడ్డి

సైదాబాద్, జూన్ 13 ప్రభాతవార్త: ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని ఆదర్శనగర్, న్యూ బాలాజి నగర్, బాలాజినగర్ కాలనీలలో భాగ్యనగర్ జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు జంగం మధుకర్‌రెడ్డి పర్యటించి స్థానిక సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయా కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు చేపడుతామని అన్నారు. డివిజన్‌లోని అన్ని కాలనీలలో మౌళిక సదుపాయాల కల్పనకు అధిక ప్రాధాన్యతను ఇస్తున్నామని అన్నారు.

సిపిఐ పార్టీ సంస్థాగత నిర్మాణంలో శ్రేణులు చురుకుగా వ్యవహరించాలి

హయత్‌నగర్, జూన్ 13 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వంతో జతకట్టినా... ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం నిర్విరామ పోరాటం కొనసాగించాలని సీపీఐ జాతీయ నాయకులు పల్లా వెంకట్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవీంద్రాచారి అన్నారు. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ కుంట్లూర్ గామపరిధి రావినారాయణరెడ్డి కాలనీలోని పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ కౌన్సిల్ కార్యవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. సమావేశానికి హాజరైన వారు మాట్లాడుతూ... క్షేత్రస్థాయిలో పార్టీ అభివృద్ధికి కృషిచేయాలన్నారు. సంస్థాగతంగా పార్టీనిర్మాణంలో శ్రేణులు చురుకుగా వ్యవహరించాలన్నారు. ప్రజా సంఘాల పటిష్టత, స్థానిక ఎన్నికలతో పాటు శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ పాత్రపై సమవేశంలో చర్చించారు. కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర్ హరిసింగ్‌నాయక్, పొన్నాల యాదగిరి, నర్సింహ, దాసరి ప్రసాద్, నారాయణ. నవనీత, అరుణ పాల్గొన్నారు.

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం : ఇస్మాయిల్

ఎల్.బి.నగర్, జూన్ 13 ప్రభాతవార్త : సంపూర్ణ ఆరోగ్యానికి యోగ శిక్షణ ఎంత అవసరమని ప్రముఖ యోగా గురునిలయం ఫౌండర్ శ్రీస్వధర్మయోగి ఇస్మాయిల్‌గురూజీ పేర్కొన్నారు. సాయిరాంనగర్‌కాలనీ లోటస్‌ల్యాప్ పబ్లిక్ స్కూల్లో గురువారం యోగ శిక్షణా తరగతులు ప్రారంభమయ్యాయి. యోగ శిక్షణ తరగతుల్లో ఎల్బీనగర్‌లోని పరిసర కాలనీల యోగ సాధకులు పెద్దఎత్తున హాజరు కాగా ఇస్మాయిల్ గురూజీ వ్యాయామాలు, ప్రాణాయామాలు సాధన చేయించారు. ప్రస్తుత తరుణంలో రకరకాల అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న వారికి యోగ సాధన ఎంతగానో ఉపయోగపడుతుందని గురూజీ అన్నారు. మోకాళ్ళ, కాళ్ల, నడుము నొప్పులు ఉన్నవారికి స్వయంగా తగ్గించుకునే పైడాలాజిన్ అనే బౌద్ధ సన్యాసులు అందించిన నూతన యోగ విధానాన్ని యోగసాధకులకు సాధన చేయించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణ ప్రతిరోజు ఉదయం, సాయంత్రం ఉంటుందని పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ శిక్షణా తరగతుల్లో నరేందర్‌గురూజీ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జయలక్ష్మి, కాలనీవాసులు పాల్గొన్నారు.

ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన పారిశుధ్యం : కార్పొరేటర్ రాజశేఖర్‌రెడ్డి

సైదాబాద్, జూన్ 13 ప్రభాతవార్త: ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన పారిశుధ్యం సాధ్యమవుతుందని లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. లింగోజిగూడ ఓల్డ్ విలేజ్‌లో రోడ్ల పక్కన ఉన్న చెత్త తొలగింపును పర్యవేక్షించిన అనంతరం ఆయన మాట్లాడుతూ చెత్తను రోడ్లపై ఎక్కడ పడితే అక్కడ వేయకూడదని, అలా చేయడం వల్ల పారిశుధ్యం దెబ్బతిని రోగాల బారిన పడే ప్రమాద ముందన్న విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. తడి,పొడి చెత్తను వేర్వేరుగా జిహెచ్ఎంసి ఆటోలకు ఇవ్వాలని ఆయన సూచించారు. డివిజన్‌లోని సమస్యలను తన దృష్టికి తీసుకువచ్చి వాటి సత్వర పరిష్కారానికి సహకారమందించాలని ఆయన కోరారు.

ఘనంగా ప్రారంభమైన శ్రీవెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

ఎల్.బి.నగర్, జూన్ 13 ప్రభాతవార్త: శ్రీపద్మావతిగోదాసమేత శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. కొత్తపేట డివిజన్ స్నేహపురికాలనీలోని శ్రీపద్మావతిగోదా సమేత శ్రీవెంకటేశ్వరస్వామి దేవాలయంలో ఈ నెల 12వ తేదీ నుంచి 17వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు దేవాలయం చైర్మన్ ఉండవల్లి వంశీ తెలిపారు. బ్రహ్మోత్సవాలలో భాగంగా విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణం, స్వస్తివాచనం, పుణ్యాహవాచనం, అంకురార్పణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం యాగశాల ద్వారాతోరార్చన, అగ్నిప్రతిష్ట, పల్లకిసేవ, ధజారోహణం, బలిహరణ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. బ్రహ్మోత్సవాలను తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.

ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యా బోధన : కార్పొరేటర్ బండారు శ్రీవాణి

ఉప్పల్, జూన్ 13 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం ప్రతిఏటా నిర్వహించే బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రామంతాపూర్ డివిజన్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి పేర్కొన్నారు. ఈ మేరకు గురువారం బడిబాట కార్యక్రమంలో భాగంగా రామంతాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలతోపాటు, ప్రగతినగర్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించేందుకు తగు చర్యలు తీసుకుంటున్నామని, విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చదివే విధంగా ప్రోత్సహించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాలు అందజేయడంతోపాటు, వారికి భోజనం ఇతర సదుపాయాలు కల్పిస్తామని తెలిపారు. ప్రైవేటు పాఠశాలల కంటే ప్రభుత్వ పాఠశాలలోనే మెరుగైన విద్య అందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు మధుసూధన్‌రెడ్డి, పలువురు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో ఉత్తమ బోధన : చింతల

విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ్

ఎల్.బి.నగర్, జూన్ 13 ప్రభాతవార్త: ప్రబుత్వ పాఠశాలలోనే ఉత్తమ బోధన ఉంటుందని నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణసురేంద్రనాథ్‌యాదవ పేర్కొన్నారు. నాగోల్ డివిజన్ నాగోల్, మన్సూరాబాద్ ప్రబుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి కార్పొరేటర్ ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రమశిక్షణ, పట్టుదలతో చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో ప్రబుత్వ పాఠశాలలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించడంతో పాటు విద్యార్థులకు కావలసిన పాఠ్య పుస్తకాలు, స్కూల్ దుస్తులు అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు లక్ష్మిదేవి, పీటర్, దినేష్, నాయకులు కేశీరెడ్డి పద్మరెడ్డి, రావుల శ్రీనివాస్ గౌడ్, నరేందర్‌రెడ్డి, మనోజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లెనిన్‌నగర్-బడంగ్‌పేట్ రోడ్డులో సెంట్రల్ లైటింగ్ ప్రారంభం : ఎమ్మెల్యే సబితారెడ్డి

లెనిన్‌నగర్‌లో సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే సబితారెడ్డి: చిత్రంలో ఎమ్మెల్సీ సురభి వాణి దేవి తదితరులు

సరూర్‌నగర్, జూన్ 13 ప్రభాతవార్త: మీర్‌పేట్ కార్పొరేషన్ పరిధిలోని లెనిన్ నగర్ నుండి బడంగ్‌పేట్ కమాన్ వరకు ఆర్‌అండ్‌బి రోడ్డుపై నూతనంగా ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్‌ను ఎమ్మెల్యే, మాజీ మంత్రి పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ప్రారంభించారు. కార్పొరేషన్ పరిధిలో ప్రధాన రహదారి అభివృద్ధి పనుల్లో భాగంగా రోడ్డు డివైడర్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. అయితే ప్రధాన రోడ్డు మధ్యలో ఏర్పాటు చేసిన డివైడర్‌లో రూ.50 లక్షల వ్యయంతో సెంట్రల్ లైటింగ్స్‌ను ఏర్పాటు చేశారు. ఈ నేపథ్యంలో బుధవారం రాత్రి జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సబితారెడ్డి విశిష్ట అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ వాణిదేవితోకలిసి సెంట్రల్ లైటింగ్‌ను స్విచాన్ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మీర్‌పేట్ కమీషనర్ చంద్రశేఖర్, మేయర్ ముడావత్ దుర్గ దీప్‌లాల్ చౌహాన్, డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, డిఇఇ వెంకన్న, బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్‌రెడ్డి, కార్పొరేటర్లు భీమ్‌రాజ్, సౌందర్య విజయ్, సిద్దాల లార్డ్స్ బీరప్ప, బైగళ్ళ బాలమణి, కొంద్రు గౌరీశంకర్, ఎనుగు అనిల్‌యాదవ్, గజ్జెల రాంచందర్, పద్మ అంజయ్య, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

కేంద్రమంత్రులకు బిజెపి నాయకుల సన్మానం

కేంద్రమంత్రులను సన్మానిస్తున్న కొప్పుల దినేష్, మధుసూదన్‌రెడ్డి తదితరులు

మలక్‌పేట, జూన్ 13 ప్రభాతవార్త : కేంద్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన బండి సంజయ్‌ను మూసారాంబాగ్ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కొప్పుల దినేష్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలతో వెళ్లి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజల సంక్షేమంకోసం ఎంతో కృషి చేస్తుందన్నారు.

బొక్క మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో... బిజెపి సీనియర్ నాయకుడు బొక్క మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో మూసారాంబాగ్ నుండి నాయకులు, కార్యకర్తలతో వెళ్లి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేసి అభినందనలు తెలిపి ఘనంగా సన్మానించారు.

కాలనీలోని సమస్యలు పరిష్కరిస్తా: అరుణ

కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ కొత్తకాపు అరుణ

సైదాబాద్, జూన్ 13 ప్రభాతవార్త: సైదాబాద్ డివిజన్ పరిధిలోని ఆంధ్రాబ్యాంకు కాలనీలో గల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని కార్పొరేటర్ కొత్తకాపు అరుణ రవీందర్‌రెడ్డి అన్నారు. వివిధ శాఖల అధికారులతో కలసి గురువారం కాలనీలో పాదయాత్ర చేస్తూ స్థానిక సమస్యలను పరిశీలించారు. ఆయా సమస్యల పరిష్కారానికి తగిన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు కృష్ణారావు, కార్యదర్శి శర్మ, ఎఇ వెంకన్న. ఎలక్రిసిటి ఎఇ వేణుగోపాల్, హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన మహేష్ వాటర్ వర్క్స్ మేనేజర్ శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణీ

విద్యార్థులకు పుస్తకాల పంపిణీ చేస్తున్న హరితధన్‌రాజ్‌గౌడ్ తదితరులు

తుర్కయంజాల్, జూన్ 13 ప్రభాతవార్త : బడిబాట కార్యక్రమంలో భాగంగా తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్ గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పాఠ్య పుస్తకాల పంపిణి చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్‌పర్సన్ గుండ్లపల్లి హరిత ధనరాజ్‌గౌడ్, 14వ వార్డు సభ్యులు బొక్క రవీందర్‌రెడ్డి,రంగా కృష్ణగౌడ్, మున్సిపాలిటీ మైనారిటీ అధ్యక్షులు మహమ్మద్ గౌస్‌పాషా, ఆపిల్ కాలనీ అధ్యక్షులు నాయిని చెన్నారెడ్డి, ప్రధానోపాధ్యాయులు జయత్‌రామ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కొత్తకుర్మ సత్తయ్యకు నాయకుల సన్మానం

కొత్తకుర్మ సత్తయ్యను సన్మానిస్తున్న కురుమ సంఘం నాయకులు

తుర్కయంజాల్, జూన్ 13 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర కేంద్ర సహకార బ్యాంక్ టిఎస్ క్యాబ్ నూతన వైస్ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా కొత్తకుర్మ సత్తయ్యకు కురుమ సంఘం ముఖ్య నాయకుల ఆధ్వర్యంలో తన నివాసానికి వెళ్లి ఘనంగా సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కురుమసంఘం నాయకులు అధ్యక్షులు వస్పరి బాబయ్య, వైస్‌చైర్మన్ గుండా నరసింహ, కురుమ సంఘం డైరెక్టర్ గుండరాజు, బండరి బాబు, బంగి లక్ష్మమ్మ, గుండ లింగమయ్య, బొడ్డు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రులు జి.కిషన్‌రెడ్డి, బండి సంజయ్, ఎంపి ఈటెలను ఢిల్లీలోని శాస్త్రీ భవన్‌లో కలిసి శుభాకాంక్షలు తెలియచేస్తున్న మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ తదితరులు (మల్కాజిగిరి, ప్రభాతవార్త)

స్మశానవాటిక అభివృద్ధికి చర్యలు : ఎమ్మెల్యే

ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి వినతి పత్రం సమర్పిస్తున్న బిఆర్ఎస్ నేతలు

ఉప్పల్, జూన్ 13 ప్రభాతవార్త : చిలుకానగర్ ముస్లిం, మైనార్టీ స్మశానవాటిక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరుతూ బిఆర్ఎస్ సీనియర్ నేత బన్నాల ప్రవీణ్‌ముదిరాజ్ ఆధ్వర్యంలో పలువురు నేతలు గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిలుకానగర్‌లోని ముస్లిం, మైనార్టీ స్మశానవాటికలో సదుపాయాలు లేక ఇబ్బందులు పడుతున్నారని, ప్రార్థన చేసుకునేందుకు సదుపాయాలు లేవని, వీధిదీపాలు ఏర్పాటు చేయడంతోపాటు, స్మశానవాటిక శుభ్రం చేయాలని సూచించారు. జిహెచ్ఎంసి అధికారులకు ఫోన్ ద్వారా సమాచారం అందించి స్మశానవాటికలో సదుపాయలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు అబ్బూబాయ్, డివిజన్ కార్యదర్శి కె.జగన్, మహమూద్, మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌బినగర్‌లో ఎస్ఎన్‌డిపి పనులు వేగవంతం చేయాలి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి తదితరులు

ఎల్.బి.నగర్, జూన్ 13 ప్రభాతవార్త : ఎల్‌బినగర్‌లోని ఎస్ఎన్‌డిపి పనులు వేగవంతం చేసేవిధంగా అధికారులు చొరవతీసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎస్ఎన్‌డిపీ అధికారులతో ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు గుర్తించి దాదాపు రూ.23కోట్లు మంజూరు చేయించామన్నారు. చేయించడం జరిగింది. రూ.193 కోట్లు మంజూరు చేయించిన పనులు దాదాపు పూర్తి కావచ్చాయని తెలిపారు. మిగిలిన డ్రైన్‌పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. డ్రైన్స్ పనుల విషయంలో స్థానిక నాయకులు అధికారులను వేధించడం జరుగుతుందని తెలిపారు. పనులు సకాలంలో పూర్తి అయితే నియోజకవర్గ పరిధిలోని వరదనీటి సమస్యలు పూర్తి స్థాయిలో పరిష్కారం అవుతాయని తెలిపారు. అధికారులను వేధింపులకు గురిచేస్తే వారిమీద కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు కృష్ణయ్య, కార్తిక్, హేమునాయక్, కిరణ్, రఫీ, నాయకులు సత్యంచారి, శ్రీనివాస్ నాయక్, రోహిత్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఇస్మాయిల్‌ను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మిద్దెల జితేందర్

ఎల్.బి.నగర్,జూన్ 13 ప్రభాతవార్త: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్‌ప్రబుత్వం ప్రవేశపెట్టిన ప్రబుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ పేర్కొన్నారు. మిద్దెల జితేందర్ సమక్షంలో ఆర్కేపురం డివిజన్ కు చెందిన కార్మిక నాయకుడు సయ్యద్ ఇస్మాయిల్ గురువారం కాంగ్రెస్‌పార్టీలో చేరగా సయ్యద్ ఇస్మాయిల్‌కు కాంగ్రెస్ పార్టీ కండువ కప్పి పార్టీలోకి జితేందర్ ఆహ్వానించారు. ఈ సంద ర్భంగా మిద్దెల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రబుత్వం పేద, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలను చేపడుతుందని తెలిపారు. ప్రబుత్వం ప్రవేశపెట్టే పథకాలను ప్రజలకు వివరించి వారిని చైతన్యవంతులను చేయాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ, సేవాదళ్ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానని పార్టీలో చేరిన సయ్యద్ ఇస్మాయిల్ అన్నారు. సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు మిద్దెల జితేందర్ నాయకత్వంలో సేవాదళ్ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు.

విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : ఎండి శ్రీనివాస్

ఆటపాటలతో సందడి చేస్తున్న విద్యార్థులు

మలక్‌పేట, జూన్ 13 ప్రభాతవార్త : విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఎండి శ్రీనివాస్ పేర్కొన్నారు. మూసారాంబాగ్ శాలివాహననగర్‌లోని పాఠశాలలో ఎండి శ్రీనివాస్, ప్రిన్సిపల్ ప్రియాంకసింగ్ ఆధ్వర్యంలో పాఠశాల పునఃప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించి చిన్నారులతో కలిసి ఆటపాటలతో సరదాగా గడిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు, పట్టుదల, క్రమ శిక్షణతో బాగా చదువుకుని తమ లక్ష్యాలను చేరుకోవాలన్నా రు. విద్యార్థి దశ ఎంతో ముఖ్యమైందని విద్య యొక్క ప్రాధాన్యతను గురించి వివరించారు.

ఎలక్ట్రిసిటీ ఎంప్లాయీస్ 1104 యూనియన్ సౌత్ అధ్యక్షులుగా మీర్జా సమద్‌బేగ్